

# 19వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శుక్రవారం 13-02-2026 పేజీలు: 20




• సముద్ర ఉత్సవానికి కౌంట్‌డౌన్ • 14 నుంచి 21 వరకూ తీర భద్రత కట్టుదిట్టం..సీపీ శంఖబ్రతబాగ్చి • రాష్ట్రపతి సమీక్షకు సుమేధ సిద్ధం • స్వదేశీ నౌకపై నుంచి ఫ్లీట్ రివ్యూ నిర్వహణ


## విశాఖ తీరంలో సమరశంఖం

2వ పేజీలో



## జీవీఎంసీలో 'సరెండర్' కలకలం

– చర్చనీయాంశమవుతున్న సిటీ ప్లానర్ మీనా కుమారి సరెండర్ వ్యవహారం – రూ.కోట్ల విలువైన టీడీఆర్ పైళ్లను తిరస్కరించడంతోనే వేటు? – ఆమె స్థానంలో రాజమండ్రి నుంచి సిటీ ప్లానర్‌ను తీసుకువచ్చే ప్లాన్



GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

From
Commissioner,
Greater Visakhapatnam
Municipal Corporation,
VISAKHAPATNAM.

To
The Principal Secretary to Govt.,
Municipal Administration &,
Urban Development Govt., of A.P.,
Amarvathi,
GUNTUR.

Re.No.1675/2026/C2 dated.10.02.2026

Respected Sir,

Sub:- GVMC – Establishment Wing – Smt. V. Meenakumari, working as City Planner, GVMC Surrendered to Govt.– reg.

-o0o-

It is to bring to your notice, that Greater Visakhapatnam Municipal Corporation, a maj... y in our State, is poised for significant growth and development. With a focus on attracti... e IT sector, tourism, services, and industries, there is immense potential for progress. T... y's development aligns with the Government's vision for 2047, offering vast opportuniti... r growth across various sectors.

In this connection, I would like to inform that to reach the above goals and sustainab... anning towards vision 2047, the City Planning Wing has to play a major and significant ro...

2వ పేజీలో



## దివ్యాంగుల స్పోర్ట్స్ సెంటర్ వేగవంతం చేయండి

: ఎం.పి. మతుకుమిల్లి భరత్

6వ పేజీలో



## పీఎం సూర్య ఘర్ కింద రూ. 27.76 కోట్ల కేంద్ర ప్రోత్సాహకం

3వ పేజీలో

➪ 148.7 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ➪ రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటులో విశేష ప్రగతికి జాతీయ స్థాయి గుర్తింపు ➪ ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి



## గీతం పై వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

3వ పేజీలో



## ఎఫ్ఆర్ యు ఆసుపత్రి కమిషనర్ ఆకస్మిక తనిఖీ



3వ పేజీలో


## ఉలిక్కిపడ్డ అరిలోవ

3వ పేజీలో





★ మహిళ హత్యతో హడల్ పోయిన ప్రజలు ★ క్రైమ్ పోలీసుల తీరుపై విమర్శలు..! ★ నేరస్తులపై నిఘా శూన్యం ★ వరుస నేరాలు.. ★ భయపెడుతున్న ఘోరాలు ★ రాత్రి గస్తీ తూతుమంత్రం



# విశాఖ తీరంలో సమర శంఖం.!

**- 23 విదేశీ యుద్ధ నౌకలు 90 భారత నౌకల మహా పరేడ్ - సముద్రంపై శక్తి వైభవ ప్రదర్శన - విక్రాంత్ ఆకర్షణగా - విమాన వాహక నౌకతో సముద్ర శక్తి ప్రతాపం - 80కు పైగా వైమానిక వనరుల ప్రదర్శన - 19న అంతర్జాతీయ నగర పరేడ్ - గగనతలంపై తాత్కాలిక ఆంక్షలు - 15 నుంచి 19 వరకూ విమాన సర్వీసుల సవరణ - ప్రధాన నగరాల విమానాల షెడ్యూల్ మార్పు**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

తూర్పు తీరంపై సముద్ర సమర శంఖం మోగబోతోంది.విశాఖ నగరం మరోసారి దేశ గౌరవాన్ని మోసే వేదికగా నిలవబోతోంది. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ--2026, ఇండియన్ ఓషన్ నేషన్స్ సదస్సు, మిలాన్--2026 బహుళ దేశాల నౌకా విన్యాసాలు ఏకకాలంలో జరగనున్న నేపథ్యంలో విశాఖ తీర ప్రాంతం అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నెల 15 నుంచి 25వ తేదీ వరకు తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగే ఈ మహా కార్యాక్రమాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాయి.

**- రాష్ట్రపతి సమక్షంలో నౌకాదళ వైభవం**

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ--2026కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.17వ తేదీన విశాఖకు చేరుకోనున్న రాష్ట్రపతి, అదే రోజు జరిగే అధ్యక్ష విందు అనంతరం కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.18వ తేదీ ఉదయం నేవల్ బేస్ యాంకరేజ్ ప్రాంతంలో రాష్ట్రపతి నౌకాదళ శక్తి సామర్థ్యాలను సమీక్షించనున్నారు. స్వదేశీ సాంకేతికతతో నిర్మితమైన ఐఎన్ఎస్ సుమేధ నౌకపై నుంచి ఫ్లీట్ రివ్యూ నిర్వహించనున్నారు. స్నేహపూర్వక దేశాలకు చెందిన 23 యుద్ధ నౌకలు, భారత నౌకాదళం మరియు తీర రక్షక దళానికి చెందిన 90కు పైగా నౌకలు ఈ సమీక్షలో పాల్గొననున్నాయి. జలాంతర్గాములు, యుద్ధ నౌకల పరేడ్, వైమానిక విన్యాసాలు, సముద్ర గస్తీ ప్రదర్శనలు సముద్ర శక్తిని ప్రతిబింబించనున్నాయి. దేశ గర్వకారణమైన ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తేజస్ యుద్ధ విమానాలు, ధ్రువ్ హెలికాప్టర్లు సహా 80కు పైగా వైమానిక వనరులు విన్యాసాల్లో భాగమవుతాయి.

**- 19న అంతర్జాతీయ నగర పరేడ్..**

19వ తేదీన అత్యంత కీలకమైన అంతర్జాతీయ నగర పరేడ్ ఘనంగా నిర్వహించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరు కావచ్చని సమాచారం.నౌకాదళ వైమానిక దళాల శక్తి ప్రదర్శనతో పరేడ్ ప్రారంభమవుతుంది. వివిధ దేశాల ప్రతినిధులు, నౌకాదళాధికారులు పాల్గొననున్నారు.

**- భద్రత కట్టుదిట్టం నేపథ్యంలో గగనతల ఆంక్షలు..**

మూడు అంతర్జాతీయ కార్యక్రమాలు ఏకకాలంలో జరుగుతున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా చేపట్టారు. వైమానిక విన్యాసాల దృష్ట్యా ఈ నెల 15 నుంచి 19 వరకు గగనతలాన్ని తాత్కాలికంగా పరిమితం చేయనున్నారు. పౌర విమాన సర్వీసుల షెడ్యూల్‌లలో మార్పులు చేశారు. హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ, చెన్నై మార్గాల్లో నడిచే విమానాల సమయాల్లో సవరణలు అమలులోకి వచ్చాయి. చెన్నై--విశాఖ--చెన్నై మార్గంలోని కొన్ని సర్వీసులు పూర్తిగా రద్దు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

**- మత్స్యకారులకు తాత్కాలిక నిషేధం..**

వివిధ దేశాల యుద్ధ నౌకలు తీర ప్రాంతంలో నిలిచే నేపథ్యంలో ఈ నెల 14 నుంచి 21 వరకు చేపల వేటపై తాత్కాలిక నిషేధాజ్ఞలు జారీ చేశారు. భద్రతా కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సముద్ర కూటమికి విశాఖ వేదిక ఇండియన్ ఓషన్ దేశాల మధ్య సముద్ర భద్రత, వ్యూహాత్మక సహకారంపై చర్చలు జరగనున్నాయి. మిలాన్--2026 విన్యాసాల ద్వారా బహుళ దేశాల నౌకాదళాల మధ్య సమన్వయం, పరస్పర నైపుణ్య మార్పిడి చోటుచేసుకోనుంది. మొత్తంగా సముద్ర శక్తి, వైమానిక సామర్థ్యం, అంతర్జాతీయ స్నేహబంధాల సమ్మేళనంగా విశాఖ మరోసారి ప్రపంచ పటంలో ప్రతిష్ఠాత్మకంగా నిలవబోతోంది. సముద్ర గర్జనలకు సాక్షిగా ఉక్కు నగరం చరిత్రలో నిలిచే ఘట్టానికి సిద్ధమవుతోంది.

# జీవీఎంసీలో 'సరెండర్' కలకలం

**ప్రత్యేక ప్రతినిధి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం అంటేనే వివాదాలకు నిలయంగా మారింది. తాజాగా సిటీ ప్లానర్--2 మీనా కుమారిని సరెండర్ వ్యవహారం సంస్థలో హాట్ టాపిక్‌గా మారింది. అకస్మాత్తుగా ఆమెపై వేటు వేయడానికి అనేక శక్తులు పని చేశాయన్న చర్చ జరుగుతోంది. ప్రధానంగా రూ.కోట్లు విలువైన టీడీఆర్ ఫైళ్లపై సంతకాలు చేయని కారణంగానే ఆమెను ఇక్కడి నుంచి పంపించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. జీవీఎంసీ సిటీ ప్లానర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మీనాకుమారిని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శికి సరెండర్ చేశారు. ఈ నిర్ణయం వెనుక రాజకీయ, ఆర్థిక వ్యూహం దాగి ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది.

**- కోట్ల రూపాయల టీడీఆర్ వివాదం?**

సిటీ ప్లానర్ మీనా కుమారి సరెండర్ వెనుక ప్రధానంగా టీడీఆర్ కారణంగా సంస్థలో చర్చ జరుగుతోంది. ఒక ఉన్నతాధికారి దాదాపు రూ.3 కోట్ల విలువైన టీడీఆర్ పత్రాలపై సంతకం చేయాలని మీనా కుమారిపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు టౌన్ ప్లానింగ్‌లో సిబ్బంది చెవులు కొరుక్కుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆ ఫైల్‌ను ఆమె నిర్ద్వంద్వంగా తిరస్కరించినట్లు సమాచారం. అంతేకాకుండా, మరో ఉన్నతాధికారి చెప్పిన రూ. 5 కోట్ల టీడీఆర్ ఫైల్‌ను కూడా ఆమె పక్కన పెట్టడంతో, సదరు ఉన్నతాధికారులు, కొంతమంది బడా బిల్డర్లు ఆమెను టార్గెట్ చేసినట్లు జీవీఎంసీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం వెళ్తే తమ 'వ్యాపారాలు' సాగవని భావించిన కొందరు వ్యక్తులు, ఆమెను ఇక్కడి నుంచి పంపించేందుకు పక్కా స్కెచ్ వేశారని టాక్ ఉంది.

**- అంతర్గత కుట్రలు - ఉన్నతాధికారుల పాత్రపై చర్చ**

టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక ఉన్నతాధికారికి, సిటీ ప్లానర్ మీనా కుమారి మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తున్నట్లు సంస్థలో సిబ్బంది చర్చించుకుంటున్నారు. సదరు అధికారి అక్రమాలకు మీనా కుమారి అడ్డుగా నిలుస్తున్నారని, అందుకే ఆమెపై లేనిపోని ఫిర్యాదులు సృష్టించినట్లు సమాచారం. తద్వారా పలుకుబడి కలిగిన వ్యక్తులతో ఒత్తిడి తీసుకువచ్చి సరెండర్ చేసేలా కుట్ర పన్నారని బాధితురాలి అనుచర వర్గం ఆరోపిస్తోంది. ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ విభాగం సదరు ఉన్నతాధికారి అనుచరుల కనుసన్నల్లోనే నడుస్తోందని, ముక్కుసూటిగా ఉండే అధికారులకు అక్కడ స్థానం లేకుండా పోతోందని చర్చ జరుగుతోంది.

**- రాజమండ్రి నుంచి 'సన్నిహితుల' రాక కోసం?**

మీనా కుమారిని పంపించివేయడం వెనుక కేవలం అవినీతి కోణమే కాకుండా, 'పోస్టింగ్' రాజకీయం కూడా ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. ఒక ఉన్నతాధికారికి అత్యంత సన్నిహితంగా ఉండే రాజమండ్రికి చెందిన ఒక సిటీ ప్లానర్‌ను విశాఖకు తీసుకువచ్చేందుకు ముందే ప్లాన్ జరిగిందని, ఆ ఖాళీని సృష్టించడానికే మీనా కుమారిని బలిపశువును చేశారన్న టాక్ ఉంది. అవినీతికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ చెబుతున్నప్పటికీ, నిజాయితీగా పని చేసే అధికారులపై ఇలాంటి వేటు పడటం ఉద్యోగ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. రాజకీయ నేతల ఒత్తిళ్లకు తలొగ్గకపోవడం, కోట్ల రూపాయల అక్రమ ఫైళ్లను తిరస్కరించడమే మీనా కుమారి చేసిన తప్పా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏది ఏమైనా, ఈ 'సరెండర్' వ్యవహారం విశాఖలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# మంత్రి లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు





**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** డాబా గార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసిన రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తర్వాత వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజక వర్గ అధ్యక్షులు సి హెచ్ పట్టాభిరామ్ , ప్రధాన కార్యదర్శి నొడగల కృష్ణ పాల్గొని కేక్ కటింగ్ చేశారు. అనంతరం వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూ.1,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసిన మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకున్నందుకు మంత్రి నారా లోకేష్ కి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల తరుపున కృతజ్ఞతా పూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. పెండింగ్ బకాయిలను మంజూరు చేసి విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కల్పించారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి కట్టుబడి ఉన్న నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఎల్లప్పుడూ విద్యార్థుల పక్షాన నిలిచే వ్యక్తి అని, రాష్ట్రవ్యాప్తంగా యువత అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న నాయకుడిగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యకు ప్రాధాన్యం ఇచ్చి నిర్ణయం తీసుకోవడం శ్లాఘనీయమని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్మెంట్ ఫీజు చెల్లించకుండా విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. టీడీపీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు సి హెచ్ పట్టాభిరామ్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను తెలుసుకొని వారికి అండగా నిలిచిన విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్యా కార్పొరేషన్ డైరెక్టర్ కే రూప గారు, కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కోట నరేష్ , టీడీపీ కమిటీ సభ్యులు పోతన్న రెడ్డి, సభ్యురాలు శ్రీమతి జి.సత్య, జనసేన నాయకులు డాక్టర్ మర్రివేముల శ్రీనివాస్ , రాజేష్ , పోతు ప్రసాద్, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు బోండా రవి , గౌస్ , శివ, పెద్ద ఎత్తున విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం బెలూన్లు ఎగురవేసి, మిఠాయిలు పంచిపెట్టి, ఆనందం వ్యక్తం చేశారు.

# పీఎం సూర్య ఘర్ కింద రూ. 27.76 కోట్ల కేంద్ర ప్రోత్సాహకం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం కింద 2024–25 ఆర్థిక సంవత్సరంలో గ్రిడ్ కనెక్టెడ్ రూఫ్‌టాప్ సౌర ప్లాంట్ల ఏర్పాటులో విశేష పురోగతి సాధించినందుకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కు కేంద్ర ప్రభుత్వం రూ. 27.76 కోట్ల ప్రోత్సాహకాన్ని మంజూరు చేసినట్లు సంస్థ చైర్మన్ ఌ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. నూతన మరియు పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ), భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా 14 విద్యుత్ పంపిణీ సంస్థలకు కలిపి రూ. 1,422 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు విడుదల చేయగా, అందులో ఏపీఈపీడీసీఎల్ ఒక ప్రధాన లబ్ధిదారుగా నిలిచిందని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ఎంఎస్ఈడీసీఎల్ , గుజరాత్ కు చెందిన పీజీవీసీఎల్, యూజీవీసీఎల్, డీజీవీసీఎల్, ఎంజీవీసీఎల్, టాటా పవర్–ఢిల్లీ, టీపీఎల్– అహ్మదాబాద్, టీపీఎల్– సూరత్, బీఎస్ఈఎస్ యమునా పవర్ లిమిటెడ్, కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్, టీజీఎస్పీడీసీఎల్, జేవీవీఎన్ఎల్– జైపూర్, నోయిడా పవర్ కంపెనీ లిమిటెడ్ సంస్థలకు ప్రోత్సాహకాలు లభించాయన్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో గృహ వినియోగదారుల వద్ద రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల స్థాపనలో గణనీయమైన వృద్ధి నమోదవడం వల్లే ఈ ప్రోత్సాహకం లభించిందని తెలిపారు. ఇప్పటివరకు 46,603 మంది గృహ వినియోగదారులకు 148.7 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసామన్నారు. ఈ ప్రోత్సాహక నిధులు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా రాష్ట్రంలో పునరుత్పాదక శక్తి వినియోగాన్ని మరింతగా పెంపొందించడంలో, వినియోగదారులకు నాణ్యమైన మరియు తక్కువ వ్యయంతో విద్యుత్ సరఫరా చేయడంలో కీలక పాత్ర పోషించనున్నాయని పేర్కొన్నారు. సంస్థ పరిధిలో మరిన్ని గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అమలులో ఏపీఈపీడీసీఎల్ సమర్థవంతంగా పనిచేసి ఈ కేంద్ర ప్రోత్సాహకాన్ని సాధించడం సంస్థకు గర్వకారణమన్నారు. రాష్ట్రంలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల విస్తరణను మరింత వేగవంతం చేస్తూ, వినియోగదారులకు పారదర్శకమైన, సులభమైన సేవలను అందించడానికి సంస్థ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంపొందిస్తూ రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ దిశగా ముందుకు తీసుకెళ్లడమే ఏపీఈపీడీసీఎల్ లక్ష్యమని సీఎండి తెలిపారు. ఈ సందర్భంగా రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటులో అనుకున్న లక్ష్యాలను సాధించడంలో సహకరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ఎంఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఏడిసిఏపి అధికారులకు, వినియోగదారులకు సీఎండి పృథ్వీతేజ్ కృతజ్ఞతలు తెలిపారు.

# గీతం పై వైసీపీవి దిగజారుడు రాజకీయాలు : గంటా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అనేక ఉత్తమ విద్యాసంస్థల ఏర్పాటుకు భూములిచ్చిన ప్రభుత్వం.. కొత్తగా ప్రముఖ సంస్థలేవైనా కోరితే ఇవ్వడానికి సిద్ధంగా ఉందని విద్యా శాఖ మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు), పి. విష్ణుకుమార్ రాజులతో కలిసి గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ విశాఖలో గీతం యూనివర్సిటీ భూముల క్రమబద్ధీకరణ ప్రతిపాదనపై వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు క్రమబద్ధీకరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని గీతం యాజమాన్యం స్పష్టీకరిస్తూ ప్రభుత్వానికి లేఖ రాసిందని చెప్పారు. ఎస్.ఆర్.ఎం., విట్, అమృత, సెంచూరియన్, ఎకార్డ్ వంటి ప్రతిష్టాకరమైన విద్యా సంస్థలకు అమరావతి, విశాఖలలో ప్రభుత్వం ధర నిర్ణయించి భూములివ్వడం జరిగిందని గుర్తు చేశారు. టీడీపీ సీనియర్ నాయకుడు ఎం.వి.వి.ఎస్. మూర్తి గీతం వ్యవస్థాపకుడు కావడం.. విశాఖ ఎంపీ, మంత్రి లోకేష్ తోడల్లుడు ఎం.శ్రీభరత్ ఆ యూనివర్సిటీకి ప్రస్తుత చైర్మన్ గా ఉన్న కారణంగానే వైసీపీ గీతం యూనివర్సిటీ భూముల క్రమబద్ధీకరణ అంశంపై అనవసర రాద్ధాంతం చేస్తోందన్నారు.

# ఎఫ్ఆర్ యు ఆసుపత్రి కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**– వారం రోజులలో ఎఫ్ఆర్‌యు నిర్వహణలో లోపాలు సరిదిద్ది ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

విశాఖపట్నం, మేజర్ న్యూస్: శ్రీహరిపురం ఫస్ట్ రెఫరల్ యూనిట్ ఆసుపత్రి నిర్వహణలో లోపాలు కనిపిస్తున్నాయని, వాటిని వారం రోజుల్లోగా నిర్వాహకులు సరిదిద్దేలా చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని జీవీఎంసీ ప్రజారోగ్య అధికారులకు, బెహరా సొసైటీ ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి నిర్వాహకులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. బుధవారం ఆయన రాత్రి జీవీఎంసీ వెస్ట్ జోన్ లో గల శ్రీహరిపురం ఎఫ్ ఆర్ యు ఆసుపత్రిని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జగదీశ్వరరావు, జోనల్ కమిషనర్ బి హేమావతి తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కమిషనర్ ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి అంతా కలియతిరిగి ఆసుపత్రి పరిశుభ్రత, ఆసుపత్రి నిర్వహణ పట్ల అసహనం వ్యక్తం చేశారు . అక్కడ డాక్టర్లు,మెడికల్ సిబ్బందితో మాట్లాడుతూ ఎంతమంది ప్రజలు ఓపి కి వస్తున్నారని, ఎన్ని ల్యాబ్ టెస్ట్ లు జరుగుతున్నాయని, మందులు సరఫరా, ఆపరేషన్ థియేటర్ నిర్వహణ పట్ల ఆరా తీశారు. ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి బెహరా సొసైటీ నిర్వహిస్తున్నారని, సిబ్బందికి జీతాలు కూడా సరిగా ఇవ్వటం లేదని వారు కమిషనర్ కు తెలుపగా.., బెహరా సొసైటీ నిర్వాహక ప్రతినిధి డాక్టర్ రవితేజ తో కమిషనర్ ఫోన్లో మాట్లాడుతూ ఆయన పర్యవేక్షణ పట్ల , ప్రజలకు ఆరోగ్య పరీక్షల రీత్యా డాక్టర్లు అందుబాటు లో లేకపోవడం, ల్యాబ్ టెస్టులు, మందులు, ఆపరేషన్ థియేటర్ నిర్వహణ, అవుట్ పేషెంట్ల సేవలు సరిగా నిర్వహించడం లేదని , నిర్వహణ పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి, బిడ్డల సంరక్షణ దిశగా ఆసుపత్రి నిర్వహణ చేపట్టాలని, ప్రజల కోసమే ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి జీవీఎంసీ ఏర్పాటు చేసిందని, వీటి నిర్వహణలో లోపాలుంటే సహించేది లేదని , వారం రోజుల్లోగా ఆసుపత్రిలో లోపాలను బెహరా సొసైటీ నిర్వాహకులు సరిదిద్ది ప్రజల ఆరోగ్య రీత్యా ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి నిర్వహణ చేపట్టేలా కార్యాచరణ చేయాలని , నిర్వాహకులు స్పందించకపోతే తదుపరి చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ కు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి , ప్రధాన వైద్యాధికారికి కమిషనర్ ఆదేశించారు. అలాగే ఎఫ్ ఆర్ యు ఆసుపత్రిలో ప్రజలకు మందులు అందుబాటులో ఉండేలా నిత్యం వైద్య పరీక్షలు జరిపేలా , ఆసుపత్రికి సేవలను మెరుగుపరిచేలా తరచుగా ఎఫ్ ఆర్ యు ఆసుపత్రుల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయక వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు, ఎన్ యు హెచ్ ఎం కోఆర్డినేటర్ శశిభూషణ్, బెహరా సొసైటీ ఎఫ్ ఆర్ యు నిర్వాహకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉలిక్కిపడ్డ అరిలోవ..!

**– పెరిగిన అర్ధరాత్రి అనుమానితులు – పోలీసుల మెతక వైఖరి పై పలువురి ఆగ్రహం**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

ఆరిలోవ క్రైమ్ పోలీసుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..!! పోలీసుల మెతక వైఖరితో నేరస్తులు జూలు విధులిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నేరస్తులపై సరైన నిఘా లేకపోవడం అంశంగా మారింది. దీంతో ఒక స్టేషన్ పరిధిలో ఉండే నేరస్తులు మరో పరిధిలోకి వెళ్లి దర్జాగా నేరాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. పోలీసులంటే భయం లేకుండా తమ నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. వరుస దొంగతనాలతో పాటు దోపిడీలు, కొట్లాటలు, దౌర్జన్యాలు, భౌతిక దాడులు, చివరికి హత్యలు కూడా చేసేందుకు వెనుకడుగు వేయడం లేదు. ఇక్కడ పోలీసు వ్యవస్థ సరిగా పని చేస్తే నేరస్తులు వెనకడుగు వేసే అవకాశం ఉండేది. కానీ పోలీసులు సీరియస్ గా వ్యవహరించకుండా నేరస్థుల పట్ల మెతక వైఖరిని పదర్శిస్తూ, వరుస నేరాలు జరుగుతున్న సరిగా పట్టించుకోకుండా, విచారణలో జాప్యం చేస్తూ ఉండటం పట్ల విమర్శలు వస్తున్నాయి. లా అండ్ ఆర్డర్ పోలీసుల తీరు బాగున్నప్పటికీ క్రైమ్ పోలీసుల తీరే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత రెండు దశాబ్దాల నుంచి ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో జరగని నేరము అంటూ లేదు. ఈ ప్రాంతం నేరాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది.ఇక్కడ రౌడీ గ్యాంగులు రెచ్చిపోవడం, పాత కక్షలు నేపథ్యంలో ఒకరి పై ఒకరు దాడులు చేసుకోవడం, హత్యలకు తెగబడటం జరుగుతూ ఉండేది.సస్పెక్ట్ షీట్ ఓల్డేర్స్ పై కనీసం నిఘా కూడా లేకపోవడం వారి ఆగడాలకు హద్దు అదుపులేకుండా పోయింది.అలాగే ఆకతాయిలు,గ్యాంగు లు పట్టపగలే తమ ప్రత్యర్థులను పరుగులెట్టించి కత్తులతో దారుణంగా హత్యలు చేసిన ఘటనలు కూడా ఇక్కడ ఉన్నాయి. కేసులలో నిందితులు పోలీసులకు పట్టు బడటం కూడా జరిగింది. అయినప్పటికీ ఇక్కడ రౌడీషీటర్లు అలాగే పాత నేరస్తుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతున్న నేపథ్యంలో పలు ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఇక్కడ రాత్రి తొమ్మిది అయిందంటే చాలు నేరస్తులు రోడ్లపైకి వచ్చేసి మద్యం మత్తులో దారుణాలు చేస్తూ ఉండటం సర్వ సాధారణమైపోయింది. అరిలోవ కాలనీ, మద్యం షాపుల వద్దే గొడవలు పడుతూ నానా రభస చేస్తూ ఉండటం జరుగుతూ ఉంది. ఒంటరి మహిళలను అలాగే విద్యార్థినిలను వేధిస్తూ ఉండటం జరుగుతుంది. స్థానికులు ఎవరైనా గట్టిగా నిలదీసి అడిగితే, రౌడీ గ్యాంగులు వారిపై తిరగబడి భౌతిక దాడులు చేస్తున్నారు. ఇక్కడ ఉన్న గ్యాంగ్లలో మైనర్లే ఎక్కువగా ఉండటం కొస మెరుపు. 16 నుంచి 18 సంవత్సరాల లోపు యువకులు ఈ రౌడీ గ్యాంగ్లతో తిరుగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. వీరు మద్యానికి బానిస కావడమే కాకుండా తరచుగా డ్రగ్స్ తీసుకుంటూ ఆ మత్తులో స్థానికంగా పలు అరాచకాలు పాల్పడుతున్నారు. దీనికి తోడు డ్రగ్స్ మాఫియా కూడా దీనికి తోడు కావడంతో ఇక్కడ అరాచకాలకు అంతే లేకుండా పోతుంది. ఇక్కడ యువతను టార్గెట్ చేస్తూ డ్రగ్స్ మాఫియా విచ్చలవిడిగా మాదక ద్రవ్యాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటుంది. నిర్మానుష్య ప్రాంతాలలో ఈ లావాదేవీలు ఎక్కువగా జరుగుతూ ఉన్నాయి. కొందరు యువకులు గ్రూపులుగా ఏర్పడి నిర్మానుష్య ప్రాంతాలకు చేరుకుని అక్కడ గంజాయి మీద డ్రగ్స్ లేదా మద్యాన్ని సేవిస్తూ ఉండటం సర్వసాధారణమైపోయింది. ఇక్కడ అంతకంతకు క్రైమ్ రేటు పెరుగుతూ ఉండటంతో స్థానికులు భయానికి గురవుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చినవారిలో చాలామంది నేర ప్రవృత్తి గలవారు ఉండటంతో ఇక్కడ అనేక సమస్యలు వచ్చి పడుతున్నాయి. రాత్రి 9 తర్వాత మహిళలు బయటకు రావడానికి భయపడుతున్నారు. ఒంటరిగా వెళితే రౌడీ గ్యాంగుల వేధింపులు లేదా దోపిడీలు జరుగుతున్నాయి. నేరస్తులు ఒంటరిగా వెళ్లే వారిని అలాగే భార్యాభర్తలను టార్గెట్ చేస్తూ ఆయుధాలతో వారిని భయపెట్టి, బెదిరించి వారి వద్ద ఉన్న విలువైన వస్తువులను, నగదును, నగలను దోచుకుంటున్నారు. డాక్టర్ శంఖబ్రత బాగ్చి విశాఖ నగరానికి పోలీస్ కమిషనర్ గా వచ్చినప్పటి నుంచి కొద్దిగా మార్పు అయితే కనిపించింది. ఆరిలోవలో లా అండ్ ఆర్డర్ పోలీసులు మాత్రం ఎటువంటి చెడ్డ పేరు రాకుండా క్రమశిక్షణతో తమ విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖ గౌరవాన్ని మరింత పెంచుతున్నారు. కానీ క్రైమ్ పోలీసుల దగ్గరకు వచ్చేసరికి పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. దీనికి రెండు రోజుల క్రితం ఆరిలోవ ప్రాంతంలో జరిగిన ఓ మహిళ దారుణ హత్య ఉదాహరణ. ప్రస్తుత సిపి హయాంలో ఏ స్టేషన్ పరిధిలో జరిగినప్పటికీ దానిని రోజుల వ్యవధి లేదా గంటల వ్యవధిలో ఛేదించడం జరుగుతూ ఉంది. ఓ మహిళను పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తి ఆమె ఇంట్లోకి ప్రవేశించి అతి దారుణంగా హత్య చేసి దర్జాగా ఇంట్లో నుంచి వెళ్లిపోవడం స్థానికంగా ఉన్న సిసి కెమెరాలలో కూడా రికార్డ్ అయింది. ఈ కేసు విషయంలో క్రైమ్ పోలీసులు చొరవ చూపించకపోవడంతో నిందితుడు తప్పించుకు తిరుగుతున్నాడని స్థానికులు మండిపడుతున్నారు. సిసి ఫుటేజ్ లో దొరికిన ఆధారాలతో నిందితుడిని పట్టుకునే విషయంలో పోలీసులు తాత్సారం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో పాత నేరస్తులపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టి ఉంటే చాలా వరకు నేరాలు నియంత్రణలో ఉండేవని అంటున్నారు. కానీ ఇక్కడ క్రైమ్ పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ధ్వజమెత్తుతున్నారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంకా అనేక నేరాలు జరిగినప్పటికీ కూడా వాటిని నియంత్రించడంలో క్రైమ్ పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. ప్రస్తుతం ఆరిలోవ పరిధి పెరగడం, జనాభా రెట్టింపు కావడం, వేరే ప్రాంతాలను ఇక్కడికి ఎక్కువగా వలస రావడం, వీరిలో నేరస్తులు కూడా ఉండటం, వీరికి స్థానిక పాత నేరస్తులు తోడు కావడం ఇక్కడ నేరాలు పెరగడానికి కారణం అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఎక్కడ నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి, తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




## పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలను అందించాలి

### : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** జిల్లాలో పరిశ్రమలు, పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సహకాలు, అనుమతులు త్వరితగతిన మంజూరుచేసి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు, పారిశ్రామిక అనుమతులు, ఏర్పాటుచేసిన యూనిట్లకు అందించవలసిన ప్రోత్సాహకాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ పారిశ్రామిక అనుమతులు కొరకు సింగిల్ డెస్క్ పాలసీ లో వివిధ శాఖల వద్ద పెండింగులో గల ధరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమలు స్థాపనకు వచ్చిన ధరఖాస్తులు పరిశీలించి అర్హత, ఆశక్తి గల వారికి వెంటనే అనుమతులు, మౌళిక సదుపాయాలు కల్పించాలని, రుణసదుపాయం పొందేందుకు సహకారం అందించాలని తెలిపారు. అనుమతులు మంజూరు చేసిన యూనిట్ల నిర్మాణపనులు త్వరగా పూర్తిచేసి, ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మంజూరై ప్రారంభించిన యూనిట్లకు సబ్సిడీ ప్రోత్సాహకాలు కొరకు వచ్చిన 36 ధరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకొని సబ్సిడీలు అందించాలన్నారు. పరవాడ నోటిఫైడ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏరియాలో అవసరమైన అనుమతులు పొందకుండానే బొగ్గు ప్రాసెసింగ్/హ్యాండ్లింగ్ చేస్తూ కాలుష్యం సృష్టిస్తూ, పరిసర పరిశ్రమలకు యిబ్బంది కలిగిస్తున్న మెస్సర్స్ ఎస్. సుధాకర్, మెస్సర్స్ వేద ప్రియ రిసోర్సెస్ పరిశ్రమలపై విచారణ నిర్వహించి ఎపిఐఐసి నియమాలు, పర్యావరణ చట్టాలు ప్రకారం చర్యలు తీసుకోవాలని కాలుష్యనియంత్రణ, పరిశ్రమల శాఖల అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు జనరల్ మేనేజరు పి.కె.పి. ప్రసాద్, ఎల్.డి.ఎం.కె. సత్యనారాయణ, కమిటీ సభ్యులు, మైనింగు, విద్యుత్, జిఎస్టీ, ఎపిఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యల వినతులు...

### - స్వీకరించిన జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి



**అనకాపల్లి ప్రతినిధి , ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలనుగురువారం స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి . సమస్యలపై సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

## చట్టసభలంటే చులకన భావం కలగకూడదు

### - స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** అమరావతి: ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభ 5వ బడ్జెట్ సమావేశాల తొలిరోజే సభలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. నిన్న గవర్నర్ ప్రసంగం సమయంలో చోటుచేసుకున్న పరిణామాలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యుల ప్రవర్తన వల్ల సభా గౌరవం దెబ్బతింటోందని ఆయన వ్యాఖ్యానించారు. యువతకు మరియు విద్యార్థులకు చట్టసభల పనితీరుపై అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో లోకేష్ గారు 'మాక్ అసెంబ్లీ' అనే కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఎంతో గుర్తింపు లభించిందని, ఇతర రాష్ట్రాల ప్రతినిధులు సైతం దీన్ని ప్రశంసించారని స్పీకర్ గుర్తుచేశారు. "నిన్న గవర్నర్ గారు ప్రసంగిస్తున్నప్పుడు సభలో జరిగిన దృశ్యాలు నన్ను కలచివేశాయి. సభ్యులు నినాదాలు చేస్తూ, కాగితాలు చింపి వేయడం వంటి చర్యలు అత్యంత బాధాకరం" అని స్పీకర్ గారు అన్నారు. వేలాది మంది పోటీ పడితే కేవలం 175 మందికి మాత్రమే దక్కే అరుదైన గౌరవం ఈ సభలో సభ్యులుగా ఉండటం అని, ఆ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200లకు పైగా విద్యాసంస్థల నుండి విద్యార్థులు అసెంబ్లీని చూసేందుకు ఆసక్తి చూపుతున్నారని స్పీకర్ తెలిపారు. "మనం చేసే పనులను చూసి ఆ పసిపిల్లలు ఏం నేర్చుకుంటారు చట్టసభలంటే వారికి చులకన భావం ఏర్పడితే దాన్ని మనం మళ్ళీ మార్చలేము" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సభా గౌరవాన్ని పెంచలేకపోయినా పర్వాలేదు కానీ, దిగజార్చే హక్కు మాత్రం ఎవరికీ లేదని స్పీకర్ స్పష్టం చేశారు. ప్రజలు మన ప్రతి కదలికను గమనిస్తున్నారని, సభ్యులందరూ ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతూ స్పీకర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## అందలాపల్లి అందాలు కనుమరుగు

### ➢ కొండలు తవ్వకంతో వినాశనం ➢ అందలాపల్లిలో గ్రావెల్ అనుమతులివ్వొద్దు ➢ పరిసరాల పర్యావరణం, దైనందిన జీవితాలపై తీవ్ర ప్రభావం ➢ గ్రావెల్ లైసెన్స్ దరఖాస్తు తిరస్కరించాలి



అచ్చుతాపురం ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లాలోని అచ్చుతాపురం మండలం కొండకర్ల అందలాపల్లి గ్రామంలో సర్వే నెం.136/2, ఏరియా 4.20 హెక్టార్ల భూమిలో కంకర తవ్వకం కోసం బీవీఎస్అర్(జేవీ) సమర్పించిన కంకర లైసెన్స్ దరఖాస్తుకు తిరస్కరించాలని ఆ ప్రాంత ప్రజలు ఒక బలమైన అభ్యంతరాన్ని లేఖ ద్వారా అనకాపల్లి మైన్స్ అధికారులకు తెలియజేశారు. గ్రామ ప్రజల పశు, పాడి వ్యవసాయం వంటి వాటి మనుగడతో పాటు వణ్యప్రాణుల సంచారానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్ట్ ఆ ప్రాంత పర్యావరణం, దైనందిన జీవితాలపై చూపే సంభావ్య ప్రభావం గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత తవ్వకం కార్యకలాపాలు ప్రజల జీవన పరిస్థితులను గణనీయంగా ప్రభావితం చేస్తాయని, ఫలితంగా ఆటంకాలు, పర్యావరణ కాలుష్యం ఏర్పడతాయని హెచ్చరించారు. కంకర తవ్వకాలతో ఆ ప్రాంతం ప్రత్యక్షంగా ప్రభావితమవుతుందని, ఈ ప్రాంతం యొక్క పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తీవ్ర ఆందోళన చెందుతున్నామని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాన్ని పరిగణనలోకి తీసుకుని దరఖాస్తును తిరస్కరించాలని, పర్యావరణ చిక్కులను, సమాజానికి కలిగించే సంభావ్య హానిని మీరు పరిశీలించగలిగితే అభినందిస్తామని లేకుంటే ఉద్యమిస్తామని తెలియజేసారు.

## నర్సీపట్నం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలతో పటిష్టనిఘ

### - మద్యం సేవిస్తున్న ఐదుగురూ వ్యక్తులను అదుపులోకి తీసుకున్న రూరల్ పోలీసులు






**నర్సీపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ఆనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మరియు నర్సీపట్నం డివిజన్ డిఎస్పీ పి. శ్రీనివాసరావు వారి ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్ సీఐ శ్రీమతి రేవతమ్మ ఆధ్వర్యంలో, నర్సీపట్నం రూరల్ ఎస్ఐ రాజారావు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి లినెలిమెట్ట, గబ్బాడ, బుచ్చింపేట మరియు యేటి గైరాంపేట గ్రామాల పరిధిలో డ్రోన్ ద్వారా నిఘా నిర్వహించడం జరిగింది ఈ డ్రోన్ నిఘా సమయంలో నెలిమెట్ట జంక్షన్ నుండి బుచ్చింపేట వెళ్ళే మార్గ శివారులో ప్రాంతంలో ఓపెన్ డ్రింకింగ్‌కు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులను గుర్తించి పట్టుకోవడం జరిగింది. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే, పోలీస్ శాఖ డ్రోన్ సహాయంతో నిఘా కొనసాగిస్తూ, అటువంటి వ్యక్తులను గుర్తించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోపడుతుంది. అని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరడమైనది.




# శ్రీరాముని కొలువులో శివరాత్రి జాతర

**– 15వ తేదీ నుంచి మూడురోజుల పాటు ఉత్సవాలు – లక్షలాది మంది భక్తులు వస్తారని అంచనా**







**నెల్లిమర్ల, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్) :** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానం శివరాత్రి జాతరకు ముస్తాబైంది. ఈనెల 15వ తేదీ నుంచి మూడురోజుల పాటు జరిగే ఉత్సవాలకు దేవస్థానంలోని క్షేత్రపాలకులైన శ్రీ ఉమాసదాశివస్వామి వారి ఆలయంతో పాటు ప్రధాన ఆలయం శ్రీరామస్వామి వారి ఆలయం సిద్ధమైంది. 15,16 తేదీల్లో నిరంతరాయంగా భక్తులకు దర్శనాలకు అవకాశం కల్పిస్తారు. 17వ తేదీన ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. రామతీర్థంలో ప్రతి ఏటా జరిగే ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒరిస్సా రాష్ట్రం నుంచి సుమారు 5 లక్షల వరకు భక్తులు విచ్చేస్తారని అంచనా. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**శ్రీవైష్ణవ క్షేత్రంలో "శివరాత్రి" జాతర :** సాధారణంగా ఎక్కడైనా శైవక్షేత్రాల్లో మాత్రమే శివరాత్రి జాతర జరుగుతుంది. అయితే వైష్ణవ క్షేత్రమైన రామతీర్థంలో మాత్రం గత కొన్ని శతాబ్దాలుగా జాతర జరుగుతోంది. రాముడే శివుడని, శివుడే రాముడని నమ్మిన భక్తులు ఇక్కడి జాతరకు లక్షల సంఖ్యలో తరలివస్తారు. క్షేత్రపాలకులు ఉమాసదాశివస్వామి వారు కావడం కూడా ఇంత పెద్ద జాతర జరగడానికి మరో కారణం. రాములోరి సన్నిధిలో శ్రీరాముడితో పాటు ఆ మహా శివుడిని దర్శించుకుని, పవిత్రమైన శివరాత్రి నాడు రాత్రంతా భక్తులు జాగరణ చేస్తారు. ఆలయ ప్రాంగణంలో కోలలు ఏర్పాటు చేసుకుని రోజంతా భజనలు చేస్తారు.

**రామతీర్థం ప్రాశస్త్యం ఇదే..!** జిల్లా కేంద్రం విజయనగరానికి రామతీర్థం పుణ్యక్షేత్రం 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ పుణ్యక్షేత్రాన్ని 16వ శతాబ్దంలో విజయనగర రాజులు నిర్మించారు. ఇక్కడ పాండవులు కొంతకాలం నివశించినట్లుగా చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. అలాగే ఇదే ప్రాంతంలో బౌద్ధులు సంచరించినట్లుగా ఆనవాళ్లు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. నీటిలో లభ్యమైన సీతారాముల విగ్రహాలను ఇక్కడి ఆలయంలో ప్రతిష్టించడం వల్ల ఈ క్షేత్రానికి "రామతీర్థం" అనే పేరు వచ్చింది. ఆలయంలో ప్రతిష్టించిన విగ్రహాలకు గత ఐదు శతాబ్దాలుగా నిరంతరాయంగా పూజలు అందుతున్నాయి. ఇక్కడున్న బోధికొండపైన కోదండరామస్వామి వారి ఆలయం ఉంది. కొండపైకి వెళ్లేందుకు మెట్ల మార్గం నిర్మించారు. అలాగే బోధికొండ చుట్టూ భక్తులు ప్రదక్షిణ గావించడానికి వీలుగా ప్రస్తుతం బీటీ రోడ్డు కూడా ఉంది

**చూడదగిన ప్రదేశాలు ఇవే :** రామతీర్థం జాతరకు విచ్చేసే భక్తులు, యాత్రికులు చూసేందుకు పలు చారిత్రక ప్రదేశాలున్నాయి. బోధికొండపైన పాండవుల గుహ, సీతమ్మవారి పురిటి మంచం ఇప్పటికీ ఉన్నాయి. అలాగే మండు వేసవిలో సైతం ఎండిపోని కొలను ఇదే కొండపైన ఉంది. అలాగే 11వ శతాబ్దంలో బౌద్ధుల సమావేశానికి గుర్తుగా నిర్మించిన ఆరామాలు ఇప్పటికీ ఇక్కడున్న గురుభక్తుల కొండపైన ఉన్నాయి. దీని సమీపంలో ఉన్న దుర్గభైరవ కొండపైన అమ్మవారి పురాతన ఆలయం ఉంది. ఇవే గాకుండా ప్రధాన ఆలయం పక్కనున్న భాస్కర పుష్కరిణి కూడా భక్తులు చూడదగిన ప్రదేశమే.

**జాతరకు చురుగ్గా ఏర్పాట్లు :** రామతీర్థంలో ఈనెల 15వ తేదీ నుంచి మూడురోజుల పాటు జరిగే శివరాత్రి జాతరకు దేవాదాయశాఖ అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తర, తూర్పురాజ గోపురాల ద్వారా భక్తులు దర్శనానికి వెళ్లేందుకు వీలుగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఇప్పటికే నాలుగు లైన్ల బారికేడ్లు నిర్మించారు. అలాగే ఎక్కడికక్కడ డస్ట్ బిన్లు అందుబాటులో ఉంచనున్నారు. రెండ్రోజుల పాటు భక్తులకు పులిహోర, శనగలు ప్రసాదం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భక్తులకు విక్రయించేందుకు లడ్డు ప్రసాదం తయారు చేస్తున్నారు. కార్యనిర్వహణాధికారి వై శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.

## ప్రకృతి వ్యవసాయం పంటలలో పోషక విలువలు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంతో చేసిన పంటలలో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి ఆనందరావు వెల్లడించారు. మండలంలో తంగుడిబిల్లి గ్రామంలో ఎన్ఎఫ్ఎ శంకర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన కూరగాయలను గురువారం పరిశీలించారు. ఎటిఎం మోడల్ మహిళ రైతు చందక లక్ష్మి అరుణ కుమారి 0.20 సెంట్లు భూమిలో దుంప జాతి క్యారెట్, బీట్రూట్, ముల్లంగి, ఆకు కూరలు, టమాటో, మిరప, జామ, బొప్పాయి తదితర పంటలు పండిస్తున్నారు. ఈ పంటలు పండించడం వల్ల నిరంతరం ఆదాయం లభిస్తుందని ఆనందరావు చెప్పారు. ప్రకృతి వ్యవసాయం వల్ల నేల సారవంతమవుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంతో పోషక విలువలు ఉన్న పంటలు తింటే ఆరోగ్యవంతమైన జీవితం గడపొచ్చని చెప్పారు.

## నెల్లిమర్ల నియోజకవర్గ దశాబ్దాల కళ నెరవేర్చాలి

**తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని వినతి**

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడుని కలసిన నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు**



**భోగాపురం, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నియోజకవర్గ రైతాంగం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తారక రామ తీర్థ సాగర్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని కోరుతూ నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఏపీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు గురువారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్ర నిమ్మల రామానాయుడుని సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పెండింగ్ పనులు, నిధుల విడుదలపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. ఉత్తరాంధ్రలో అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టు పూర్తయితే నియోజకవర్గ రూపురేఖలే మారిపోతాయని వారు మంత్రికి వివరించారు.

ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 24,710 ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా, విజయనగరం మున్సిపాలిటీకి తాగునీరు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అవసరమైన నీటి సరఫరా లభిస్తుందని గుర్తు చేశారు. ప్రాజెక్టు అంచనా వ్యయం పెరిగిన నేపథ్యంలో, మిగిలిపోయిన పనులకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించి, పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని కోరారు. ప్రాజెక్టు నిర్వాసితులకు అందాల్సిన పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని హామీ ఇచ్చారు. నిధుల కొరత లేకుండా చూస్తామని, అధికారులతో సమీక్ష నిర్వహించి పనులను పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు సారిపల్లి బాబురావు, ఆదినారాయణ మాస్టారు తదితరులు పాల్గొన్నారు.



# బాలికపై లైంగిక దాడి కేసులో చారిత్రాత్మక తీర్పు..

**- నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష - రూ.71 వేల జరిమానా..బాధితురాలికి పరిహారం చెల్లించాలన్న కోర్టు ఆదేశం - సమర్థ దర్యాప్తుతో న్యాయం సాధించిన అనకాపల్లి జిల్లా పోలీసులు - చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు : ఎస్పీ తుహిన్ సిన్హా**



**క్రైం బ్యూరో, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో పోక్సో ప్రత్యేక కోర్టు కఠినమైన మరియు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. సమాజంలో గురువుగా బాధ్యతాయుత స్థానంలో ఉన్నప్పటికీ నిందితుడు కొయ్యన తిరుపతిరావు చేసిన నేరం నిరూపితమవడంతో కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 2015లో చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసు సుదీర్ఘ న్యాయ ప్రక్రియ అనంతరం తీర్పు దశకు చేరుకుంది. కోర్టు నిందితుడికి రూ.71,000 జరిమానా విధించగా, అది చెల్లించని పక్షంలో అదనంగా ఏడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. బాధితురాలికి జరిగిన అన్యాయానికి పరిహారంగా రూ.70,000 చెల్లించాలని కూడా ఆదేశించింది. కేసు నేపథ్యం 2015లో చోడవరంలోని ఒక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన నిందితుడు, మైనర్ విద్యార్థినిపై అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అరెస్ట్ చేసి, సమగ్ర సాక్ష్యాధారాలతో చార్జ్ షీట్ దాఖలు చేశారు. దర్యాప్తు అధికారులు సేకరించిన ఆధారాలు కోర్టులో బలంగా నిలవడంతో నేరం నిరూపితమైంది. పోలీసుల కృషికి ప్రశంసలు ఈ కేసులో న్యాయం సాధించడం పట్ల అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ హర్షం వ్యక్తం చేశారు. కేసును సమర్థంగా దర్యాప్తు చేసి, కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కేసులో కీలకంగా పనిచేసిన అధికారులు మరియు ప్రత్యేక ప్రజా అభియోగాధికారిని ఎస్పీ ప్రశంసించారు. బాలల భద్రతపై స్పష్టమైన సందేశం మహిళలు మరియు బాలికల భద్రత విషయంలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారు ఎంత కాలం గడిచినా చట్టం నుండి తప్పించుకోలేరని ఈ తీర్పు ద్వారా మరోసారి స్పష్టమైందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ తీర్పు సమాజానికి గట్టి హెచ్చరికగా, బాలల రక్షణకు బలమైన న్యాయ భరోసాగా నిలిచింది.

# భర్త హత్య కేసులో భార్య అరెస్ట్



**ఆనందపురం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం ఆనందపురం గ్రామపంచాయతీ స్మశానం సమీపంలోని పందుల ఫారంలో బుధవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఈ కేసులో భార్యనే నిందితురాలిగా గుర్తించి అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు, మృతుడు తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలోని కొండగూడెం గ్రామానికి చెందిన సైనబరపు నాగశివ (38). గత ఆరు నెలలుగా అతను పందుల ఫారంలో వాచ్‌మన్‌గా పనిచేస్తూ భార్య షేక్ ముబీనా అలియాస్ శ్రావణి అలియాస్ కావ్య (41)తో కలిసి అక్కడే నివసిస్తున్నాడు. బుధవారం ఉదయం భర్త మృతి చెందినట్లు 112కు సమాచారం అందడంతో సీఐ సిహెచ్ వాసునాయుడు, నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ అప్పలరాజు, ఎస్‌ఐలు శివ, హరీష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహాయంతో మృతదేహాన్ని పరిశీలించగా గాయాలు గుర్తించారు. అనుమానాస్పద కోణంలో విచారణ చేపట్టిన పోలీసులు భార్యను ప్రశ్నించగా, భర్తను తానే హత్య చేసినట్లు నేరము ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు. దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవని, మంగళవారం రాత్రి భర్త మద్యం సేవించి తనపై దుర్భాషలాడి వేధించాడని, అతను నిద్రలో ఉండగా దాడి చేయడంతో మృతి చెందినట్లు ఆమె తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఆమెపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ఆత్మనిర్భర్ భారత్ సాధనలో విద్యాలయాల పాత్ర కీలకం

**- గీతం రసాయన శాస్త్ర సదస్సులో డిఆర్‌డిఓ డైరక్టర్ జనరల్**



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** దేశ రక్షణ మరియు పారిశ్రామిక రంగాలలో స్వదేశీ ఉత్పత్తులను తయారు చేయడానికి, కేంద్ర ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను ను సాధించడంలో విద్యాలయాలది కీలక పాత్ర అని భారత ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థ (డిఆర్‌డిఓ) డైరక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.వి.హరప్రసాద్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి గీతం కెమిస్ట్రీ రీసెర్చ్ కాన్ఫరెన్స్ (జిసిఆర్‌సి-2026)ను గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. దేశ రక్షణ రంగంలో క్షిపణుల తయారీకి అవసరమైన పదార్థ విజ్ఞానం పై పరిశోధనలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి దేశంలోని 15 విద్యా సంస్థలలో డిఆర్‌డిఓ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఇ)లను నెలకొల్పామని అలాగే టెక్నాలజి డవలప్‌మెంట్ ఫండ్ ద్వారా చిన్న మధ్యతరహ పరిశ్రమలకు, స్టార్టప్‌లకు నిధులు అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలను ముందుగానే గుర్తించి అందుకు తగిన విధంగా పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం తయారు కావాలంటే రసాయన శాస్త్రవేత్తలు అందించే నూతన పదార్థ విజ్ఞానం దేశానికి ఎంతో అవసరమన్నారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) మాజీ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో జరిగే పరిశోధనల అంతిమ ఫలితాలు దేశానికి, సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. పరిశోధకులు తమ ఫలితాలను ఏ విధమైన సంకోచం లేకుండా పారిశ్రామిక అవసరాలకు అందించినప్పుడే వాటికి నిజమైన ప్రయోజనం అన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్‌డిసౌజా మాట్లాడుతూ వైద్య, పారిశ్రామిక, రక్షణ రంగాలకు అవసరమైన పదార్థ విజ్ఞానాన్ని అందించడంలో రసాయన శాస్త్రం ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. ఇతర శాస్త్ర విభాగాలతో కలసి సంయుక్త అధ్యయనాలను చేపట్టాలని పరిశోధకులకు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంతరామకృష్ణ మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా చేపడుతున్న వివిధ పరిశోధన ప్రాజెక్టులను వివరించారు. సదస్సు నిర్వహక కమిటి ఛైర్మన్ ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్, కన్వీనర్లు డాక్టర్ అనిక్ సేన్ మరియు డాక్టర్ ఎం.సురేష్ మాట్లాడుతూ రసాయన శాస్త్రం మరియు పదార్థ విజ్ఞాన శాస్త్రంలో ఆధునిక పరిశోధనలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. "అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్" అనే అంశంతో నిర్వహిస్తున్న సదస్సులో రసాయన మరియు పదార్థ శాస్త్ర పరిశోధనల్లో కృత్రిమ మేదస్సు (ఎఐ) మరియు యంత్ర అధ్యయనం (ఎమ్ఎల్) వినియోగంపై ప్రత్యేకంగా చర్చిస్తామన్నారు. ఈ సదస్సులో భాగంగా ఈ నెల 14వ తేదీ వరకు దేశంలోని ప్రముఖ రసాయన శాస్త్రవేత్తలు, పరిశ్రమల నిపుణులతో చర్చలు, యువ పరిశోధకులు మరియు విద్యార్థుల కోసం పోస్టర్ ప్రజెంటేషన్ సెషన్లు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# దివ్యాంగుల స్పోర్ట్స్ సెంటర్ వేగవంతం చేయండి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల కోసం ప్రతిపాదించిన "సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఫర్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్" ను విశాఖపట్నంలో త్వరితగతిన ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్ కి విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ విజ్ఞప్తి చేశారు...ఈ మేరకు ఢిల్లీ లో కేంద్ర మంత్రి ని కలిసి ఒక లేఖను అందజేశారు..సదరు ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం రూరల్ మండలం బక్కన్నపాలెం గ్రామంలో 22.64 ఎకరాల విస్తీర్ణంలో అనుకూలమైన ప్రభుత్వ భూమిని కేటాయించిన విషయాన్ని ఎంపీ భరత్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూమి నిర్బంధాలు లేకుండా, సమగ్రంగా మరియు ప్రతిపాదిత క్రీడా కేంద్రం నిర్మాణానికి అనువుగా ఉందని తెలిపారు. ఇప్పటికే కేంద్ర దివ్యాంగుల సాధికారత శాఖ డైరెక్టర్ శ్రీ వినీత్ సింఘల్ నాయకత్వంలో ఉన్న కమిటీ 2025 మార్చి 4 వ తేదీన ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులతో సమగ్ర చర్చలు జరిపిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి సహకారం అందించి అవసరమైన వివరాలన్నింటినీ సమర్పించినప్పటికీ, తదుపరి పురోగతి కనిపించకపోవడం విచారకరమని పేర్కొన్నారు..కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించబడనున్న ఈ క్రీడా కేంద్రంలో ఆధునిక క్రీడా సదుపాయాలు, ప్రత్యేక శిక్షణ పరికరాలు మరియు వసతి సౌకర్యాలు ఉండనున్నాయని, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచే దివ్యాంగ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఎంపీ తెలిపారు.విశాఖపట్నం నగరం ఉన్నత రవాణా సౌకర్యాలు, క్రీడా వాతావరణం మరియు అనుకూలమైన మౌలిక వసతులతో జాతీయ స్థాయి సంస్థకు తగిన ప్రదేశమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కేంద్రం స్థాపన ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాల దివ్యాంగ క్రీడాకారులకు కూడా విస్తృత అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.అందువల్ల, ప్రతిపాదనపై సమీక్ష నిర్వహించి అవసరమైన అనుమతులు త్వరితగతిన జారీ చేసి ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర మంత్రిని ఎంపీ శ్రీభరత్ అభ్యర్థించారు. ఈ అంశంపై కేంద్రమంత్రి సానుకూగా స్పందించారు. తమ మంత్రిత్వశాఖ నుంచి తదుపరి చర్యలకు ఆదేశాలు జారీచేస్తామని జాప్యంకావడానికి గల కారణాలపై విశ్లేషిస్తామన్నారు.

# ప్రభుత్వ స్థలం కబ్జా



**గోపాలపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** గోపాలపట్నం మండలం పరిధిలో జీవీఎంసీ 92 వ వార్డు పద్మనాభపురం, వెంకటాపురం గ్రామ రెవెన్యూ సర్వే నెంబరు 76 లో దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా..స్థానిక విఆర్‌ఓ నుంచి స్పందన కరువు.దీనిపై వివరణ ఇచ్చేందుకు విఆర్వో నిరాకరణ స్థానిక రెవెన్యూ అధికారుల సహకారంతోనే కబ్జాకు స్కెచ్ అంటూ ఆరోపణలు.తప్పుడు పత్రాలు చూపించి కబ్జాకు యత్నం.? ఇల్లు,ప్రాంగణ యజమాని లేకుండా ఇంటి పన్ను ఎలా సాధ్యం..?వేరే ఇంటి ఇంటి పన్ను చూపించి బురిడీ కొట్టిస్తున్న కబ్జాదారులు.దీనికి "తానా అంటే తందానా" అంటున్న అధికారులు..?ఈ ప్రభుత్వ భూమి కబ్జా పై రెవెన్యూ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోలేదు.జిల్లా కలెక్టర్,ఆర్డీవో స్పందించి దీని వెనుక కథేంటో పూర్తి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్.

# విజయవంతం అయిన కార్మిక సమ్మె



**పలాస, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం జరిగిన సార్వత్రిక సమ్మె విజయవంతంగా జరిగింది.పలాస కేంద్రంగా అన్ని జీడి పరిశ్రమలు పూర్తిగా మూత బడ్డాయి.అంగన్వాడీ,ఆశ, మధ్యాహ్నం భోజన పథకం,మున్సిపల్, హమాలీ తదితర కార్మికులు సమ్మె చేసి పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ లో పాల్గొన్నారు.పలాస ఆర్ టి సి కాంప్లెక్స్ నుండి కాశీబుగ్గ కె టి రోడ్ మీదుగా పాత బస్టాండ్ వరకు కార్మిక ప్రదర్శన జరిపారు.ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి,జిల్లా కమిటీ సభ్యులు యన్ మోహనరావు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె మోహనరావు,టి భాస్కరరావు,సిపిఐ యం యల్ న్యూ డెమోక్రసీ నాయకులు వంకల మాధవరావు,లిబరేషన్ నాయకులు టి సన్యాసిరావు,ఏఐసీసీటియూ నాయకులు కె లోకనాదం,యన్ జి ఓ యూనియన్ నాయకులు బి గోపాల్, తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,కనీస వేతనం 26 వేలు గా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్ల లాబాల కోసం లేబర్ కోడ్స్ తేవడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటికరణ ఆపాలని,ఉపాది భద్రత కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.శ్రీనివాసరావు,యు టి యఫ్ నాయకులు కె రమేష్,జి కొందండరావు, యల్ ఐ సి యూనియన్ నాయకులు యన్ సుబ్బారావు,జె మదన్,అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు యం మంజులాకుమారి,బి సునీత, డి సునీత,ఆశ యూనియన్ నాయకులు యం లావణ్య,పి రమణమ్మ, వై హేమలత,బి లక్ష్మి, మధ్యాహ్నం భోజన పథకం యూనియన్ నాయకులు బి శశిరేఖ,పి భూదేవి,పి భానమ్మ,క్యాష్యూ లేబర్ యూనియన్ నాయకులు అంబటి కృష్ణమూర్తి,కె రాము,క్యాష్యూ లేబర్ అసోసియేషన్ నాయకులు అంబటి ఆనంద్,సిస్టు గోపి, స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకులు బి స్వాతి,స్వప్న,మున్సిపల్ యూనియన్ నాయకులు సి హెచ్ మురుగన్,కె ఈశ్వరరావు,బి కుర్మారావు,పి కె యస్ నాయకులు పి దుర్యోధన,ఐద్వా నాయకులు యన్ ఢిల్లేశ్వరి,రైతు సంఘం నాయకులు టి అజయ్ కుమార్,పి ఓ డబ్ల్యూ నాయకులు పి కుసుమ,ఐ యఫ్ టి యు నాయకులు జె వీరాస్వామి,ఆటో యూనియన్ నాయకులు కె వెంకటరావు, అప్పారావు, కళాకారులు కె హేమసూదన్,కె.బాలాజీరావు తదితరులు తో పాటు వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పై దృష్టి సారించిన ఎస్సై

**- అభినందిస్తున్న పట్టణ ప్రజలు - రోడ్ ఎక్కిన వ్యాపారంపై దృష్టి పెట్టండి - కళాశాల రహదారిలో భారీ వాహనాలను నిషేధించండి - పోలాకి రోడ్ జంక్షన్ వద్ద గస్తీ పెట్టండి - పట్టణ ప్రజల విజ్ఞప్తి**



**నరసన్నపేట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై పట్టణవాసులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా నరసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ గా విధుల్లో చేరిన బలివాడ గణేష్ ట్రాఫిక్ నియంత్రణకు చేపట్టిన చర్యలను అభినందిస్తున్నారు. ఉదయం సాయంత్రం సమయాలలో పోలీసులు ముఖ్య కూడలి ప్రాంతాల్లో విధులు నిర్వహించడం. విధులు నిర్వహణ తీరును ఎస్సై పర్యవేక్షిస్తుండడం, ట్రాఫిక్ సమస్యలో కొంత మార్పు కనిపిస్తుంది. పోలీసులు రోడ్డు పై ట్రాఫిక్ విధులు నిర్వహించడం పట్ల పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతం కంటే భిన్నంగా పోలీసులు రోడ్లపై విధులు నిర్వహిస్తున్నారని, కుర్ర కారు షికారుకు కొంత బ్రేక్ పడిందని, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిధిలో గతంలో జరిగిన అల్లర్లు కొంతవరకు సద్దుమణిగాయని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. పాత బస్టాండ్, జూనియర్ కళాశాల జంక్షన్, కాంప్లెక్స్ పరిధిలో పోలీసులు ట్రాఫిక్ విధులతోపాటు గస్తీ ఏర్పాటు చేయడంతో రోడ్డుపై ర్యాస్ డ్రైవింగ్ కొంతవరకు తగ్గిందని, దొంగతనాలు కూడా తగ్గాయని, కాంప్లెక్స్ పరిధిలో ప్రతిరోజు చరవాణిల దొంగతనం జరుగుతూ ఉండేదని కొద్దిరోజులుగా ఇవి తగ్గాయని స్థానిక ప్రజలు అంటున్నారు. పోలాకి రోడ్డు జంక్షన్ వద్ద కూడా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని, పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో సాయంత్రం సమయాలలో అధిక రద్దీ ఉంటుందని, మందుబాబులు హల్ చల్ అధికమైందని, రోడ్లను ఆక్రమించుకొవడంతో ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్నారని ఎస్సై దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్లను ఆక్రమించుకొని నిర్వహిస్తున్న తోపుడు బళ్ళు వ్యాపారాలపై దృష్టి సారించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీ కాలువల దాటి వ్యాపారం పేరుతో రోడ్లను ఆక్రమించుకున్న వారిపై చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు పోలీసులకు, ఎస్సై కు విజ్ఞప్తి చేస్తున్నారు. కళాశాల రహదారిలోని ఆక్రమణలు కూడా తొలగించాలని, బజారు ప్రాంతంలోకి ఉదయం సాయంత్రం సమయాలలో భారీ వాహనాలు రాకపోకలను నిలుపుదల చేయించాలని స్థానికులు సూచిస్తున్నారు.

# కిడ్నీవ్యాధులను అరికట్టేందుకు సడలని సంకల్పం

**- పలాస కిడ్నీ పరిశోధన కేంద్రానికి వైద్య సిబ్బంది నియామకానికి ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి - సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్ బాబుతో ఎమ్మెల్యే భేటీ**



**పలాస, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ఆమె ఎక్కడున్నా.. పలాస నియోజకవర్గ సమస్యల పరిష్కారానికే అహర్నిశలు ఆలోచిస్తుంటారు.దశాబ్దాల పాటు ఉద్దాన ప్రాంతాన్ని పట్టిపడిస్తున్న కిడ్నీ మహమ్మారిని అరికట్టేందుకు సడలని సంకల్పంతో ముందుకెళ్తున్నారు ఎమ్మెల్యే గౌతు శిరీష.ఈ క్రమంలో గురువారం తాడేపల్లి లో సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్ బాబుతో ఆమె భేటీ అయ్యారు. ఈ సందర్బంగా పలాసలోని కిడ్నీ పరిశోధన కేంద్రానికి అవసరమైన వైద్య పరికరాలను ప్రభుత్వ,స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమకూర్చినట్టు చెప్పారు. అయితే కిడ్నీ పరిశోధనలు చేపట్టేందుకు యంత్రాంగం కూడా సిద్ధమవుతున్న తరుణంలో అక్కడ వైద్య నిపుణులను భర్తీ చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు.అలాగే ఇటీవల కలెక్టర్ పర్యటించి మౌలిక వసతులు, దిగువస్థాయి సిబ్బందిని నియమిస్తామని ప్రకటించినట్టు గుర్తు చేసారు.ఇక్కడి పరిశోధన కేంద్రంలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించే సామర్థ్యమున్న అధునాతన వైద్య పరికరాలను కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ఏర్పాటు చేసినట్టు చక్రధర్ బాబుకు వివరించారు. వైద్య నిపుణులను పలాస కిడ్నీ ఆస్పత్రిలో నియమించాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆమె వినతిపత్రాన్ని అందజేశారు.






# వాంబే కాలనీ సమస్యలపై శాసనసభలో గళమెత్తిన ఎమ్మెల్యే...

**- రాజీవ్ గృహకల్ప శిథిలమైన గృహ సముదాయాలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి - టిడ్కో కాలనీల్లో రేషన్, అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి - అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రెండో రోజు జీరో అవర్ సమయంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తన నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా, శ్రీకాకుళం పట్టణంలోని కలెక్టరేట్ సమీపంలో 80 ఫీట్ రోడ్డులో ఉన్న వాంబే కాలనీ మరియు రాజీవ్ గృహకల్ప గృహ సముదాయాల దయనీయ స్థితిని ఆయన ప్రస్తావించారు. ఈ గృహ సముదాయాలు నిర్మించి సుమారు 30 ఏళ్లు కావడంతో అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, దీనివల్ల అక్కడ నివసిస్తున్న ప్రజలకు ప్రాణాపాయం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక వ్యక్తి బాల్కనీ గోడ కూలి కింద పడిపోవడంతో రెండు కాళ్ళు విరిగిపోయాయని సభకు వివరించారు. ఈ ప్రమాదకర పరిస్థితుల దృష్ట్యా, గృహ నిర్మాణ శాఖ వెంటనే స్పందించి ఆయా భవనాలకు మరమ్మతులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. టిడ్కో ఇళ్లలో సౌకర్యాల కొరతపై విజ్ఞప్తి ఇదే సందర్భంలో, లబ్ధిదారులకు అందజేసిన టిడ్కో ఇళ్లలో కనీస సౌకర్యాలు లేవని కూడా ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రస్తావించారు. ఆ ప్రాంతాల్లో రేషన్ డిపోలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టిడ్కో ఇళ్ల సముదాయాల్లో వెంటనే రేషన్ డిపోలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# చిన్నారుల గుండెకు వైద్యుల భరోసా..

**- బలగ ఆసుపత్రిలో గుండె జబ్బుల నిర్ధారణ శిబిరం**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 12 మేజర్‌న్యూస్:** పుట్టుకతోనే గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారుల పాలిట జిల్లా బాల్య ఆరోగ్య సంరక్షణ కేంద్రం అభయమిచ్చింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత ఆదేశాల మేరకు, బలగలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆర్.బి.యస్.కె. ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివరంజని, పీడియాట్రిక్ విభాగం అధిపతి డాక్టర్ పి.రాము ఈ శిబిర పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. ఉచితంగా గుండె పరీక్షలు ఈ శిబిరంలో విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రికి చెందిన పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అశోక్ రాజు చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అత్యాధునిక పరికరాలతో ఉచితంగా 2డి ఎకో, కార్డియోగ్రఫీ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండె సమస్యలు తీవ్రంగా ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి మెడికవర్ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఈ ఆపరేషన్లు పూర్తిగా ఉచితంగా జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. రేపు టెక్కలిలో శిబిరం జిల్లా వ్యాప్తంగా ఉన్న బాధితుల సౌకర్యార్థం.. ఈ నెల 13న టెక్కలి జిల్లా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రంలో మరో వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రీషియన్ డాక్టర్ నూక చైతన్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## సమ్మె బాట పట్టిన యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :** అఖిలభారత సార్వత్రిక సమ్మె సందర్భముగా కార్మిక ప్రభుత్వ విధానాలకు నిరసనగా పార్వతిపురం క్లస్టర్ పరిధిలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు గురువారం సమ్మె చేపట్టారు.కార్మిక వ్యతిరేక ప్రభుత్వ విధానాలకు నిరసనగా, అదే విధంగా అఖిల భారత సార్వత్రిక సమ్మె లో భాగముగా తమ న్యాయ మైన డిమాండ్లను నెరవేర్చాలని ఉద్యోగులు నినాదాలు చేశారు. ఉద్యోగుల కనీస వేతనం మరియు భద్రత కల్పించాలని ప్రభుత్వ సంస్థలు ప్రైవేటుపరం చేయడం ఆపాలని వారి పేర్కొన్నారు.ఈ మేరకు పార్వతీపురం క్లస్టర్ పరిధిలోని బలిజిపేట, సాలూరు, పార్వతీపురం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు పార్వతీపురం శాఖ వద్ద సమ్మె చేపట్టారు.

# కార్మిక సమ్మె సక్సెస్

### – నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి – పార్వతీపురంలో కదం తొక్కిన కార్మికులు

### – ఏపీ ఎన్జీవో, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ మద్దతు



**పార్వతీపురం, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :** నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పార్వతీపురంలో కార్మికులు కదం తొక్కారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల ఐక్యవేదికగా గురువారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో కార్మికులు పెద్ద ఎత్తున నినదించారు. మొదటగా బెలగం స్థానిక సుందరయ్య భవనం నుండి మెయిన్ రోడ్డు మీదుగా పాత బస్టాండ్ వరకు కొత్త లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ప్రదర్శన చేపట్టారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ అధ్యక్షతన పాత బస్టాండ్ వద్ద ర్యాలీ ముగింపు సభలో కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు నష్టదాయకంగా, కార్పొరేట్లకు లాభదాయకంగా ఉందని వెంటనే దానిని రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్కు సొంత గనులు కేటాయించాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, కొత్త ఉపాధి చట్టం (జీరామ్) రద్దు చేసి 200 రోజులు పని కల్పించి, రూ. 600 వేతనం ఇవ్వాలని, కౌలు రైతులను గుర్తించి అన్నదాత సుఖీభవ రూ. 20 వేలు, పంట రుణాలివ్వాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అంగన్వాడీ, ఆశా, మిడ్డేమీల్, వీఓఏ, ఆర్పీ, సమగ్రశిక్ష, నేషనల్ హెల్త్ తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, బిల్డింగ్, ముఠా, ఆటో, గిగ్ వర్కర్స్ మొ॥ అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్సో కూడిన సమగ్ర చట్టం చేయాలని, విద్యుత్, విత్తనాల సవరణ బిల్లులను, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, సీపీఎస్ రద్దు – పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, టైమేస్కేల్ తదితర ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికులకు రైతులకు ప్రజలకు మోడీ నిరంకుశ విధానాలు వలన తీవ్ర ఇబ్బందులు గురవుతున్నప్పటికీ ఆంధ్రరాష్ట్ర అధికార ప్రతిపక్ష పార్టీలు నిమ్మకు నీరేఎత్తినట్టు వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. దేశ సంపదను అమెరికా సామ్రాజ్యవాదులకు కార్పొరేట్లకు ధారధత్నం చేసేందుకు మోడీ కంకణం కట్టుకున్నాడని, దానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వత్తాసు పలుకుతూ రాష్ట్ర ప్రజల హక్కులను కాలరాస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమ్మె మూలంగానైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం చేకూర్చే చట్టాలను, విధానాలను రద్దు చేయాలని లేకుంటే భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్మిక ప్రదర్శనకు ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గంటా కిషోర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జులు బత్తెన మోహనరావు, వంగల దాలినాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.మన్మధరావు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.కుమార్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి పోల ఈశ్వరరావు, ఆర్.సర్వేశ్వరరావు, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా నాయకులు పాలక రంజిత్ కుమార్, టి.యు.సి.ఐ జిల్లా కార్యదర్శి టి.జీవ, సూరయ్య, అయ్యర్ల సంఘం జిల్లా కార్యదర్శి పి.సంగం, ఏపి రైతు కూలీ సంఘం భాషా, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బి.నర్సింగరావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎం.అలివేలు, గౌరీమణి,కె.రాజేశ్వరి, గౌరమ్మ , సావిత్రి, ప్రమీల, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు శివాని, పి.లక్ష్మి, త్రివేణి, కామాక్షి, మధ్యాహ్న భోజనం నాయకులు జీ.తులసి, రైస్ మిల్లు యూనియన్ నాయకులు జి.కృష్ణ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు చీపురుపల్లి సింహాచలం, ఎన్.మలేష్ మామిడి శివ, ఎన్.శంకర్రావు, పి.వరదరాజు, తోపుడు బళ్లు యూనియన్ నాయకులు బి.సూరిబాబు, పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి పాకల సన్యాసిరావు, ఎస్.ఉమా, ఆటో యూనియన్ నాయకులు ఎస్.చిన్నా, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ నాయకులు ఎం.హరినాథ్, ఏపీ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పి.రాము, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి శ్రీదేవి, బి.లక్ష్మి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు పోల రమణి, ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్.సింహాచలం, టి.అఖిల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు బి.రవికుమార్, డివైఎఫ్ఐ నాయకులు పి.రాజశేఖర్ మరియు బ్యాంకు ఉద్యోగులు ఇతర కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బలిజిపేట, సీతానగరం మండలాల్లో ప్రత్యేక గ్రీవెన్స్

**సీతానగరం, ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి నేతృత్వంలో ఈ నెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గం.ల నుంచి బలిజిపేట ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరగనుంది. అదేరోజున మధ్యాహ్నం 3.00 గం.ల నుంచి సీతానగరం ఎంపీడీఓ కార్యాలయంలో జరగనుందని ఆయా మండలాల ఎంపీడీఓలు తెలిపారు.

ఈ కార్యక్రమాలకు స్వయంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, సమస్యలను తెలుసుకోనున్నారని, కావున ఆయా మండలాల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## బాగుజోల ఘాట్ రోడ్డులో వ్యాన్ బోల్తా

**ఒరిస్సా వాసి ఒకరు మృతి , ఐదు గురికి గాయాలు**

**నవరంగపూర్ కు అడ్డు దారిలో వెళుతున్న క్రమంలో**

**బాగుజోల ఘాట్ రోడ్డులో ప్రమాదం**

**ప్రమాదం జరిగిన ప్రదేశం కాస్త  సమాంతరంగా ఉండడంతో**

**తప్పిన పెను ప్రమాదం..**







**మక్కువ, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం పనసభద్ర పంచాయతీ పరిధిలో గల బాగుజోల ఘాట్ రోడ్డులో గురువారం ఉదయం ఒడిశా కు చెందిన వ్యాన్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఒకరు మృతి చెందగా, ఐదు గురుకు గాయాలు అయ్యాయి. వీలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే.. ఒడిశా రాష్ట్రం నవరంగపూర్ జిల్లా, తెంతులకుంటి తాలూకాకు చెందిన ఆరుగురు వ్యక్తులు గురువారం బలోరా వ్యాన్ లో కోరాపుట్ జిల్లా , గుమ్మటి గ్రామానికి కొండచీపుర్లు కొనడానికి వెళ్లినట్టు బాధితులు తెలిపారు. కొండ చీపుర్లు కొనుగోలు చేసి తిరుగు ప్రయాణంలో నవరంగ్ పూర్  చేరుకునే క్రమంలో  అడ్డుదారులో వెళ్లేందుకు వాహనాన్ని మక్కువ, సాలూరు మండలాల సరిహద్దు గిరి శిఖర గ్రామాల ఘాట్ రోడ్డులో  వారు ప్రయాణిస్తున్న వాహనం దిగుతుండగా మక్కువ మండలం, పనసభద్ర పంచాయతీ పరిధిలో గల బాగుజోల ఘాట్ రోడ్డులో దిగుతున్న క్రమంలో  బ్రేక్ ఫేయిల్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన గాసీరాం (50) కు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన గాసీరాం కి, అప్పటికే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది సహపర్యలు చేసినప్పటికీ ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఈ ప్రమాదంలో  సుత్తాం అనే మరో వ్యక్తికి కాలు, చేయి విరిగిపోయాయి. వీరితో పాటు మరో ముగ్గిరికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 లో సిబ్బంది మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. సుత్తాం అనే వ్యక్తిని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వ్యాన్ బోల్తా పడిన ప్రదేశంలో కాస్త సమాంతరంగా ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. ఇదే ప్రమాదం ఘాట్ రోడ్లో లోయ వద్ద జరిగి ఉంటే.? మరణాల సంఖ్య మరింత అధికంగా ఉండేది. ఎస్ఐ, ఎం వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నెల్లిమర్లలో వామపక్షాల నిరసన



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా నెల్లిమర్ల మొయిద జంక్షన్‌లో వామపక్షాలు నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు, సిపిఎం మండల కార్యదర్శి కిల్లంపల్లి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకల పద్మనాభం మాట్లాడుతూ లేబర్ కోడ్స్ ను కేంద్రం తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనకు దేశంలో కోట్లాది మంది రోడ్ల పైకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నా కేంద్రానికి చీమకుట్టినట్టైనా లేదన్నారు. కార్మిక చట్టాలను కార్పొరేట్ చుట్టాలుగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ గా కుదించడం దారుణమన్నారు. ప్రభుత్వ రంగసంస్థలకు పాతరేసి ప్రైవేట్ రంగ సంస్థలకు పండుగ చేస్తుందన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని, 12 గంటల పని విధానాన్ని విరమించుకోవాలని, ఈపీఎఫ్ కనీస పింఛను రూ.9 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పాత చట్టాన్ని కొనసాగించాలని కోరారు.

## ఉగాదిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** ఉగాదిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి వెంకటేశ్వరరావు ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో హౌసింగ్ ప్రగతి పై గురువారం సమీక్షించారు. మండలంలో వివిధ దశలలో ఉన్న 164 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం కొండ గుంపాం, మొయిద కాలనీలలో పెండింగ్ లో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలను గ్రామ పెద్దలు సహకారంతో లబ్ధిదారులతో పూర్తి చేయించాలని చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ పవన్ కుమార్, కూటమి నాయకులు పతివాడ గోవిందరావు, రెడ్డి సత్యం, పతివాడ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## పూసపాటిరేగలో సిటు ఆధ్వర్యంలో రాస్తారోకో




**పూసపాటిరేగ, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్త సమ్మె కార్యక్రమంలో భాగంగా పూసపాటిరేగ జాతీయ రహదారిపై సిటు ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులతో కలిసి రాస్తారోకో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీటు నాయకుడు సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాల వలన అసంఘటిత కార్మికులు కొట్టు బానిసలుగా మిగిలిపోతున్నారు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ విధానాలను తక్షణం రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. కర్మాగారాల్లో పని చేసే నాణ్యమైన వేతనాల అందించాలని, స్కీం వర్కర్లను, కాంట్రాక్ట్ వర్కర్స్ తో పాటు ఔట్సోర్సింగ్ విధానంలో పని చేసే ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు కూడా పాల్గొన్నారు.

# కొబ్బరి ఉత్పత్తులకు లాభసాటి కల్పించడమే లక్ష్యం

**– మరిన్ని రాయితీల ద్వారా లాభాల సాగుకు చర్యలు – కొబ్బరి ఉత్పత్తిదారుల సంఘం సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం**



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :** కొబ్బరి సాగు పెంచడమే కాకుండా, కొబ్బరి ఉత్పత్తులను మరింత పెంచేందుకు కొబ్బరి ఉత్పత్తుల సంఘం చర్యలు తీసుకుంటుందని సంఘం అధ్యక్షుడు మొంగం ఎరకయ్య ద్వారా స్పష్టం చేశారు. మండలంలోని కృష్ణాపురం గ్రామంలో పైడితల్లి ఫార్మా ప్రొడ్యూసర్ సంఘం సమావేశం అధ్యక్షుడు ఎరకయ్య దొర ఆధ్వర్యంలో సంఘ నాయకులైన మొంగం నాగబాబు, మొంగం అప్పడు దొర సమక్షంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో కొబ్బరి ఉత్పత్తిలో రైతులు మరింత లాభసాటిగా ఎదిగేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై సంఘ నాయకులు చర్చించారు. సంఘం ఏర్పడక ముందు తీర ప్రాంతాల్లో సాగు చేస్తున్న కొబ్బరి బొండాలతో పాటు కాయలకు దళారీ వ్యవస్థ వలన తీవ్రంగా నష్టపోయేవారని సంఘం ఏర్పాటు చేసిన తర్వాత కొబ్బరి ఉత్పత్తులకు డిమాండ్ పెరగడమే కాకుండా కొబ్బరికాయ రూ.30 ల వరకు మద్దతు ధర పలుకుతున్న విషయాన్ని సమావేశంలో సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కొబ్బరి ఉత్పత్తులకు డిమాండ్ల పెరగడం వలన సాగు విస్తీర్ణం కూడా పెరగడం హర్షనీయమని ఈ సందర్భంగా సమావేశంలో సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైతులు కొబ్బరి సాగు మరింత ప్రయోజనకరంగా ఉండేందుకు రైతులకు కావాల్సిన ఎరువులు, రాయితీపై మేలైన కొబ్బరి మొక్కలతో పాటు స్ప్రేయర్లు, బిందు సేద్యం పరికరాలు వంటి వాటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీ పైడితల్లి కొబ్బరి సంస్థ ద్వారా సభ్యత్వాలు 350 ఉన్నవాటిని 750 వరకు పెంచి రైతులకు మరిన్ని నాణ్యమైన సేవలను అందించే విధంగా శక్తివంతం లేకుండా పనిచేస్తామని ఈ సందర్భంగా సమావేశంలో సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు మహేష్, రామస్వామి, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం మెరుగుపడాలి

**– అవంతి కళాశాలల వ్యవస్థాపక చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు**

**– అవంతి కళాశాలలో జాతీయస్థాయి 2కె26 టెక్నికల్ ఫెస్ట్**




**భోగాపురం, ఫిబ్రవరి 13, మేజర్ న్యూస్ :** నేటి పోటీ తత్వంలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యంలో మరింత మెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అవంతి కళాశాలల వ్యవస్థాపక చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. భోగాపురం మండలం కౌలువాడ అవంతి రీసెర్చ్ టెక్నాలజికల్ అకాడమిలో గురువారం జాతీయస్థాయి 2కె26 టెక్నికల్ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ మేధస్సుకు పదును పెట్టే ఆవిష్కరణలు విద్యార్థులకు కళాశాలల నుంచె ఆధునిక సాంకేతికత



వినూత్న ఆవిష్కరణ లకు నాంది పలకాలన్నారు. మరో అతిథి కళాశాలల ప్రధాన కార్యదర్శి డా. ప్రియాంక మాట్లాడుతూ అబ్దుల్ కలాం, స్వామి వివేకానందలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు అందరూ ముందుకు రావాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఉపకులపతి డా.ప్రశాంత్ కుమార్ మోహంతి, డిఆర్.డి.ఓ విశాఖపట్నం డి.వి.ఎస్ కాశీ విశ్వనాథ్, క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ విశాఖపట్నం బాల సుబ్రహ్మణ్యం, బ్రహ్మకుమారీ విశాఖపట్నం సోదరి స్వాతి, ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఈ.సీ.ఈ, జే.ఎన్.టి.యూ జి.వి.విజయనగరం డా.కె.శ్రీకుమార్, ఈ సందర్భంగా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని, ఉద్యోగార్హతలను పెంచుకోవాలని అతిథులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ సమ్మె సందర్భంగా భారీగా ర్యాలీ : పాల్గొన్న కార్మికులు




బొబ్బిలి ఫిబ్రవరి 12: మేజర్ న్యూస్ : జాతీయ సమ్మె సందర్భంగా కార్మిక సంఘాలు భారీ ఎత్తున బొబ్బిలి లో ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. శంకరరావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎం గోపాలం, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం. శ్రీనివాస్, రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డి వర్మ, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, బ్యాంకు ఫెడరేషన్ల సంఘం నాయకులు జి.చంద్రశేఖర్ రైతు సంక్షేమ సంఘం నాయకులు వేమిరెడ్డి లక్ష్మీనాయుడు పెన్షనర్స్ సంఘం జిల్లా నాయకులు శేషగిరి అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు బి.నిర్మల జె. కామేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం నాయకులు తిరుపతిరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన ద్రోహం చేస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి గ్రామాల్లో ఉపాధి దెబ్బతీసిందని అన్ని రకాల పద్ధతులకు నిరోధకాలు ఇచ్చి అమెరికాతో చేసుకున్న ట్రేడ్ డీల్ వలన దేశంలో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. రష్యాతో ఒక బ్యారెల్ ఆయిల్ ధర 50 డాలర్లు కొంటె అమెరికాతో జరిగిన ట్రేడ్ డీల్ లో 66 డాలర్లకు ఒప్పందం వలన సంవత్సరానికి అదనంగా 72 వేల కోట్లకు పైగా భారత ఆర్థిక వ్యవస్థ మీద పడుతుందని అన్నారు. దీనివలన నిత్యవసర వస్తువ ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న ఒప్పందం నిలువునా భారత ప్రజానికాన్ని ముంచేస్తుందని అన్నారు. విద్యుత్తు చట్టం ద్వారా దేశంలో విద్యుత్ రంగాన్ని ఆదానికి అమ్మేస్తున్నారు. మోడీ ప్రభుత్వానికి కార్మిక వర్గం రైతు వ్యవసాయ కార్మికులు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. బొబ్బిలి వేణుగోపాలస్వామి కోవుల సెంటర్ నుండి మహా ప్రదర్శన బలిజిపేట రోడ్ మీదుగా ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ వద్ద మానవహారం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, ఎండిఎం, కళాసీలు, తోపుడుబండ్లు, మున్సిపల్, బ్యాంక్ ఎంప్లాయిస్ పెన్షనర్స్, కార్మిక సంఘాల నాయకులు రైతు సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యుత్ ఉద్యోగుల సంఘం (1104) ఆవిర్భావ దినోత్సవం






**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం (1104) 77 వ ఆవిర్భావ దినోత్సవం విజయనగరం యూనియన్ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగింది. యూనియన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఆర్ఎస్ వరప్రసాదరావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీకి, ఏ ట్రేడ్ యూనియన్ కి అనుబంధం, సంబంధం లేకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద యూనియన్ 1104 మాత్రమేనని అన్నారు. యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యుత్ భవన్ లో విద్యుత్ ఉద్యోగుల రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని విజయనగరం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ మువ్వల లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు విజయనగరం టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పెద్దింటి త్రినాథరావు రక్తదానం చేశారు.

100 మంది విద్యుత్ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె.ఆర్.డి.ప్రసాదరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి 1104 యూనియన్ విజయనగరం సర్కిల్ రీజనల్ సెక్రటరీ సురగాల లక్ష్మణ్,రీజనల్ అధ్యక్షుడు వంగపండు లక్ష్మణ, రాష్ట్ర నాయకులు కెవివికె నాగరాజు, గేదెల దేముడు, బ్రాంచ్ నాయకులు గనివాడ అప్పలనాయుడు, కంటిభుక్త అప్పారావు, సారిక మురళి, టి.గంగునాయుడు, నక్కాన పైడిరాజు, పి.మల్లికార్జున రావు, పతివాడ రామునాయుడు, భోగి సూరితో పాటు జిల్లా నలుమూలల నుండి వందలాది మంది విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## లోచర్ల-శివడవలస ఎత్తిపోతల పథకాలను గురించి అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి ఫిబ్రవరి 12: మేజర్ న్యూస్ :** లోచర్ల-శివడవలస ఎత్తిపోతల పథకాలకు ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె.రంగారావు (బేబీనాయన) గురువారం అసెంబ్లీలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన ఎస్టిమేటు తయారుచేయించి ఆర్థికశాఖకు పంపించి, త్వరలోనే పనులను ప్రారంభించేలా ప్రణాళిక సిద్ధం చేస్తామన్న మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యే బేబీనాయన కి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన మాట్లాడుతూ, 2018వ సంవత్సరంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు బొబ్బిలి వచ్చినప్పుడు మా ప్రాంత రైతుల ఆకాంక్ష మరియు మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు అభ్యర్థన మేరకు ఈ ఎత్తిపోతల పథకాలకు హామీ ఇచ్చి, మంజూరు చేయడం జరిగిందని గుర్తుచేశారు. 2019లో టెండర్ ప్రక్రియ పూర్తయి, బిడ్డర్లకు టెండర్ కేటాయించే సమయానికి ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో టెండర్ ఓపెన్ అవ్వలేదని, ఇదే అదునుగా గతప్రభుత్వం ఆ టెండర్ ప్రక్రియను రద్దు చేసిందని తెలిపారు..

అందువలన, సుమారు 1732 ఎకరాలు (లోచర్ల) మరియు 2593 ఎకరాలు (శివడవలస) వ్యవసాయభూమికి సాగునీరు అందించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో ఈ పథకాలకు సంబంధించి ఎటువంటి పురోగతి చూపలేదని, పైపెచ్చు టెండర్ ప్రక్రియ అసలు జరగలేదని అవాస్తవాల ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు.. ఈ ఒక్క ఉదాహరణతో వారికి రైతులు పట్ల ఉన్న చిత్తశుద్ది ఏమిటో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా, టీడీపీ హయాంలో ఈ పనులకోసం వేసిన శిలాఫలకాన్ని కూల్చివేసి కేవలం ఎర్త్ వర్క్ కోసం రూ6 కోట్లు కేటాయించి, అవికూడా అరకొరగా చేశారని, దానికోసం కొత్త శిలాఫలకాన్ని వేసుకోవడం ఎంతో బాధాకరమని అసెంబ్లీసాక్షిగా తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ గత ఎన్నికల ప్రచారంలో మా ప్రాంతంకి వచ్చినప్పుడు ఈ పథకాలను పునఃప్రారంభించి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. కాబట్టి, ప్రభుత్వం తక్షణమే కావలసిన నిధులను మంజూరు చేసి, రైతులను మోసంచేసిన వైసీపీ వారికి బుద్ధివచ్చేవిధంగా మా ప్రాంత రైతుల పాదాలను ఈ సాగునీటితో కడగాలని కోరారు. అలానే, తోటపల్లి కాలువకు సంబంధించి సుమారు 117.89 కి॥మీ ఎర్త్ వర్క్ కు రూ21.25 కోట్లు మరియు లైనింగ్ కు రూ100 కోట్ల రూపాయల ప్రతిపాదనలు పెట్టడం జరిగిందని, ప్రభుత్వం ఆ నిధులను మంజూరు చేయాలని అభ్యర్థించారు. గౌరవ జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, జనవరి 2019లో అప్పటి టీడీపీ ప్రభుత్వం లోచర్ల మరియు శివడవలస ఎత్తిపోతల పథకాలకు టెండర్లు పిలవడం జరిగిందని తెలియజేస్తూ, వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆ టెండర్లను రద్దు చేయడంవలన పనులు ముందుకు వెళ్లలేదని, గౌరవ శాసనసభ్యులు బేబీనాయన ప్రతిపాదనను పరిశీలించి, అధికారుల ద్వారా ప్రాజెక్టు ఎస్టిమేటు తయారుచేయించి ఆర్థికశాఖకు పంపిస్తామని తెలిపారు..అలాగే, వారు ప్రతి పాదించినట్లుగా తోటపల్లి కాలువకు సంబంధించిన పనులను గురించి కూడా నిధులు త్వరలోనే మంజూరు చేస్తామని తెలియజేయడం జరిగింది.

# ఆర్టీసీ బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలుకు పవర్ బ్యాంకులు





**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 12: మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని దిగ్విజయంగా అమలు చేసేందుకు పవర్ బ్యాంకులు ఎంతో దోహదపడతాయని విజయనగరం జిల్లా ప్రజా రవాణా అధికారి జి.వరలక్ష్మి అన్నారు. తన కార్యాలయంలో గురువారం పవర్ బ్యాంకులను ప్రారంభించిన అనంతరం వాటిని కండక్టర్లకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు అధికంగా టికెట్లు ఇవ్వడంతో టిమ్ ఛార్జింగ్ అయిపోయి అంతరాయం కలగకుండా ఉండేందుకు కండక్టర్లకు పవర్ బ్యాంకులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దీనిలో జిల్లా ప్రజారవాణాధికారి వరలక్ష్మి విజయనగరం, ఎస్ కోట డిపోల్లో కండక్టర్లకు పవర్ బ్యాంకులు ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు అసిస్టెంట్ మేనేజర్ కె.సుమిత్ర సిహెచ్.కృష్ణారావు, కోర్ గ్రూప్ సూపరవైజర్ మాదుగుల సూర్య ప్రకాశరావు (ఎంఎస్ పి.రావు), సిస్టమ్ సూపరవైజర్ సిహెచ్ ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాడంగి విలేకరుల సంఘానికి నూతన కార్యవర్గం

### మీడియా సమన్వయం-విలేకరుల ఐక్యతే లక్ష్యం



**బాడంగి, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలో పనిచేస్తున్న విలేకరుల సంఘానికి ఒక సంవత్సరం కాలపరిమితితో గురువారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో మీడియా కార్యకలాపాల సమన్వయం, విలేకరుల సమస్యల పరిష్కారం, అధికారులతో సమర్థవంతమైన అనుసంధానం, ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేశారు.సభ్యులంతా పరస్పర చర్చల అనంతరం ఏకగ్రీవంగా కింది విధంగా బాధ్యతలను అప్పగించారు.గౌరవ అధ్యక్షులు: గొట్టపు కృష్ణమూర్తి,అధ్యక్షులు: రాజా సాబ్, ఉపాధ్యక్షులు పోతాబత్తులశ్రీనివాసరావు (ఎన్‌డిపి సూర్య), కార్యదర్శి: బలగ లక్ష్మణరావు జాయింట్ కార్యదర్శులు: రావిపల్లి నాగరాజు, శామ్యూల్, ప్రచార కార్యదర్శి అమర్, ఖజాంచి మోహన్‌రావు, కార్యవర్గ సభ్యులు జామి సీతారామ్, మహేష్, సుధాకర్‌ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మండలంలో విలేకరుల ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తూ, వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని తెలిపారు. విలేకరుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో ముందుండి పనిచేస్తామని పేర్కొన్నారు.

## 14 లోపు గ్రామ కమిటీలను పూర్తి చెయ్యాలి

### - మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు



**గుర్ల, ఫిబ్రవరి12, మేజర్ న్యూస్ :** ఈనెల 14లోపుఅన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు పూర్తి చేయాలని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పొట్నూర్ సన్యాసినాయుడు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైయస్సార్సీపి మరింత బలోపేతం లక్ష్యంగా చేపట్టిన గ్రామ కమిటీల నియామకాలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని పిలుపు నిచ్చారు. మండలంలోని శాసనమండలి విపక్షత నేత బొత్స సత్యనారాయణ, జడ్పీ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని గ్రామాల్లో కమిటీలు ఏర్పాటుపై సమీక్ష సమావేశాలు పూర్తి చేసామన్నారు. ఈనెల 14 లోపు ప్రక్రియను పూర్తి చేసి కమిటీల వివరాలను తమకు అందజేయాలని కోరారు. సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు ప్రత్యేక దృష్టి సాధించి వేగవంత చేయాలని. కష్టపడిన వారికి కమిటీలో చోటు కల్పించాలని సూచించారు.

## బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో 90వ త్రిమూర్తి శివ జయంతి వేడుకలు

### పాల్గొన్న ఉప ఖజానాధికారి పద్మనాభం



**బొబ్బిలి, ఫిబ్రవరి 12: మేజర్ న్యూస్ :** స్థానిక బ్రహ్మకుమారిస్ ఆశ్రమంలో బికె రాజేశ్వరి అక్కయ్య ఆధ్వర్యంలో 90వ త్రిమూర్తి శివ జయంతి వేడుకలు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పి.వి పద్మనాభం ఉప ఖజానా అధికారి అధికా బొబ్బిలి, బిఎస్ఎఫ్ జవాన్ కె అప్పారావు, రిటైర్డ్ ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ అర్జున్ రావు, మునిసిపల్ ఆఫీస్ రిటైర్డ్ వర్క్ ఇన్స్పెక్టర్ సిహెచ్ జగన్నాథం నాయుడు మరియు మాజీ కౌన్సిలర్ లక్ష్మి గారు శివ జయంతి మహోత్సవాల్లో పాల్గొని బోలానాథుడు పరమాత్మ ఈశ్వరుడి ప్రతిమ జ్యోతిర్లింగానికి పూల మాల వేసి దీపారాధన అనంతరం బ్రహ్మకుమారిస్ ఆశ్రమంలో పరమాత్మ ఈశ్వరుని జండా వందన కార్యక్రమం నిర్వహించారు . అధిక సంఖ్యలో బ్రహ్మకుమారి సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సన్ రైజ్ పాఠశాల బస్ ప్రమాదంలో గాయపడ్డ పిల్లలను పరిశీలించిన ఐసిడిఎస్ పిడి



**బొబ్బిలి, ఫిబ్రవరి12: మేజర్ న్యూస్ :** మండల లోని అలజంగి గ్రామంలో నిన్న జరిగిన సీన్ రైజ్ పాఠశాల బస్ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం హాస్పిటల్ లో గాయపడి చికిత్స పొందుతునన పిల్లలను సన్ రైజ్ హోమ్‌లో పిల్లలను ఐసిడిఎస్ పీడీ విమలరాణి, పిఓ విజయలక్ష్మి పరిశీలించారు.

## ఉగాధి నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**– మండల స్పెషలాఫీసర్ ప్రశాంత్ కుమార్**



**రామభద్రపురం, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్) :** మండలంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు ఉగాధిలోగా పూర్తిచేయాలని మండల స్పెషలాఫీసర్ జి.ప్రశాంత్ కుమార్ కోరారు. మం డలంలోని దుప్పలపూడి, పాతరేగ, కొత్తరేగ, నర్సాపురం గ్రామాల్లో గురువారం ఆయన పర్యటిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పాత ఇళ్లకు అదనంగా రూ.50వేలు ఇస్తుందని, ఈ అవకాశాన్ని హౌసింగ్ లబ్దిదారులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కొట్టక్కి సచివాలయాన్ని తనిఖీ చేసి పెండింగ్ సమస్యలపై వెంటనే చర్య తీస ఎకోవాలని ఆదేశించారు. అలాగే దుప్పలపూడి స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భీమా రంగంపై జరుగుతున్న కుట్రలను ఉమ్మడిగా తిప్పి కొట్టాలి




**గుర్ల,(గరివిడి) మేజర్ న్యూస్ :** ఎల్ ఐసిపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్రలను ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఎల్ఐసి ఏజెంట్లు యూనియన్ సభ్యులు ఉమ్మడిగా తిప్పి కొట్టాలని అన్నారు.గురువారం గరివిడి ఎల్ఐసి కార్యాలయం ఆవరణలో బేస్ యూనిట్, ఏజెంట్ల ఏఓఐ యూనియన్ కలిసి దేశావ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బేస్ యూనిట్ ప్రెసిడెంట్. కోమలి అధ్యక్షత జరిగిన ఈ సమ్మెలో ఐసిఈయు వైస్ ప్రెసిడెంట్ సిద్ధార్థ బేస్ యూనిట్ కార్యదర్శి వెంకటేష్, సంయుక్త కార్యదర్శి ఎల్ లక్ష్మణరావు యూనియన్ సభ్యులు డీఎస్ ప్రసాద్, వి.పవన్, ఏజెంట్ యూనియన్ సెక్రటరీ కోరారు నారాయణరావు, ఎన్ సత్యనారాయణ,స్వామి నాయుడు,హరీ(ష,వి ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ భీమారంగాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంచరిస్తున్న విధానాలను అంతాకలిసి కట్టుగా తిప్పుకొట్టాల న్నారు. కార్మిక కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని, బీమా రంగంలో 100% ఎఫ్‌డిఐని ఉపసంహరించాలని, ఎల్ఐసిలో మరింత వాటాల ఉపసంహారణ చేయాలని డిమాండ్ చేశారు.ఎఫ్ పిఓ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, ఎల్ఐసి లో 3,4 తరగతుల ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలన్నారు,కనీస వేతనం 26,000/– లకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఎల్ఐసి పై జరుగుతున్న దాడులను ఉమ్మడి పోరాటాలద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఏజెంట్లు,ఎల్ఐసి సిబ్బంది పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# నేటికి అందని తల్లికి వందనం?.. విద్యార్థి తల్లి ఆవేదన!

**దత్తి రాజేరు (మేజర్ న్యూస్) :** ప్రభుత్వం అందజేస్తున్న తల్లికి వందనం పథకం ద్వారా అందాల్సిన 15000 రూపాయలు నేటికీ అందలేదని మండలంలోని చిన్న కద గ్రామానికి చెందిన మన్యాల జానకి స్థానిక విలేకరుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ మా అబ్బాయి మన్యాల హర్షవర్ధన్ చినకాద గొల్లపేట పాఠశాలలో చదువుతుండగా గత ఏడాది తల్లికి వందనం నమోదులో తల్లి ఆధార్ కు బదులుగా తండ్రి ఆధార్ ను తప్పుగా నమోదు చేయడంతో నేటికీ తల్లికి వందనం నగదు జమ కాలేదని వాపోయారు.



ఉపాధ్యాయుడు చేసిన తప్పిదంతో డబ్బులు జమ కాలేదన్నారు.

తన సమస్యను ఉపాధ్యాయునికి, ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికి సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పటికైనా తనకు పథకం అందేలా చర్యలు చేపట్టాలని విలేకరుల వద్ద నా గోడు విన్నవించుకుంటున్నానని విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై ఉపాధ్యాయ నాగేశ్వరరావును వివరణ కోరగా జిల్లాలో తల్లికి వందనం రావలసిన పెండింగ్ లిస్టులో పేరువందని వివరణ ఇచ్చారు.

# కార్మిక వర్గానికి ద్రోహం చేసిన లేబరకోడ్ను రద్దు చేయాలి

**– జాతీయ సమ్మె సందర్భంగా రామభద్రపురం భారీ ర్యాలీ – సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ**





**రామభద్రపురం, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్) :** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన ద్రోహం చేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రవ ఎణ ఆరోపించారు. జాతీయ సమ్మెలో భాగంగా గురువారం రామభద్రపురంలో భారీ ర్యాలీ, రాస్తారోకో, మానవహారం వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యం చేసి గ్రామాల్లో వేతనదారులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. అమెరికాతో చేసుకున్న ట్రేడ్ డీల్ వలన దేశంలో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. దీనివలన నిత్యవసర వస్తువుల ధరలు కూడా మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విద్యుత్ చట్టం ద్వారా దేశంలో విద్యుత్ రంగాన్ని కార్పోరేట్లకు అమ్మేస్తున్నారని, కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక, వైద్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండిపడ్డారు. రామభద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గాంధీ సెంటర్ వరకు మహాప్రదర్శన నిర్వహించి, రాస్తారోకో, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకుడు బలసా శ్రీనివాసరావు, అం గన్వాడీ ప్రతినిధులు రాధ, కళావతి, గ్రీన్ అంబాసిడర్లు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్మికులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలి

**రామభద్రపురం, ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని యుటీఎఫ్ జిల్లా సహోపాధ్యక్షులు ప్రసన్నకుమార్ కోరారు. బూసాయవలస జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం ప్లకార్డులు పట్టి ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్ సీ కమిషన్ చైర్మన్ను వెంటనే నియ మించాలని, 29 శాతం ఐఆర్ను ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, హెల్త్ కార్డులు, మెడికల్ బిల్లు సమస్యలు ఈ బడ్జెట్ సమావేశాల్లోనే పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి పోస్టుకార్డు ఉద్యమం చేపడతామని, అలాగే పై సమస్యల సాధన కోసం ఈ నెల 17న ఛలో విజయవాడ చేపడతామని, ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బూసాయవలస జిల్లా పరిషత్




ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెల్లూరి ప్రసాదరావు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊరు బడిని కాపాడుకుందాం

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :** యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఊరు బడిని కాపాడుకుందాం కార్య క్రమంలో భాగంగా నెల్లిమర్ల విద్యాశాఖ కార్యాలయం గురువారం పోస్టర్ ఆవిష్కరణ



కార్యక్రమం చేపట్టారు. మండల విద్యాశాఖాధికారులు యుయస్‌యన్ మూర్తి, యస్.త్రినాథరావు ఈ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ బడులను కాపాడుకోవలసిన భాద్యత ఉందని అన్నారు. ఆ బాధ్యతను యుటిఎఫ్ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్, మండల అధ్యక్షులు మద్దిల సత్య నారాయణ, కోశాధికారి సుంకరి చలపతి రావు ఇతర యుటిఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ద్వారానే ఆస్తి పన్ను చెల్లింపులు

**చీపురుపల్లి ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్) :** పంచాయతీల్లో ఆస్తి పన్నుల చెల్లింపులు ఆన్లైన్ విధానం ద్వారానే చెయ్యాలని చీపురు పల్లి డివిజన్ అభివృద్ధి అధికారి కొత్తకోట హేమ



సుందరరావు కోరారు. మండలంలోని మెట్టపల్లి గ్రామ సచివాలయాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఇంటి పన్నుల కలెక్షన్ లను పరిశీలించడం జరిగింది. అలాగే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, సీటిజన్ ఈ–కేవైసీ వంటి సర్వేలను పరిశీలించారు. సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీలో జరుగుతున్న టాక్స్ కలెక్షన్ ఆన్లైన్ అప్డేషన్ ను పరిశీలించడం జరిగింది. టాక్స్ కలెక్షన్ అంతా ఆన్లైన్లో జరగాలని, అలాగే పారదర్శకంగా జరగాలని, చెల్లింపుదార్లకు వెంటనే ఇంటి పన్ను రసీదులు ఇవ్వాలని, తెలియజేసారు. అనంతరం సచివాలయం రికార్డులను పరిశీలించారు.

## వైద్య శిబిరాలతో గ్రామ స్థాయిలో ఆయుర్వేద వైద్య సేవలు - డాక్టర్ హేమాక్షి





**సీతానగరం,ఫిబ్రవరి12 (మేజర్ న్యూస్) :** గ్రామ స్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఆయుర్వేద వైద్య సేవలు అందిస్తున్నామని బూర్జ,ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. ఈ మేరకు ఇప్పలవలస గ్రామంలో గురువారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ హేమాక్షి పలువురికి ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా వాత వ్యాదులు, దగ్గు, పడిశము, ఆస్తమా, జీర్ణకోశ సమస్యలు, మలబద్ధకం, చర్మ సంబంధిత సమస్యలకు పరీక్షించి ఆయుర్వేద మందులు అందజేశారు. అలాగే మందులు వినియోగించే విధానాన్ని వివరించారు. అనంతరం డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ మండలంలో వైద్య శిబిరాల ద్వారా పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయుర్వేద వైద్యం, ప్రయోజనాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ స్టాఫ్ పద్మ, పైడితల్లి పాల్గొన్నారు.

## పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలి

**ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు**



**సీతంపేట మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు ఉపయోగించే మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. గురువారం ఆయన సీతంపేట మండలం హడ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అదే విధంగా మరుగుదొడ్లను పరిశీలించి మరింత శుభ్రంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా స్టోర్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా లేని కందిపప్పును వెంటనే మార్చి కొత్త స్టాక్ ను పంపించాలని జీసీసీ సిబ్బందికి ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థిని వెంటనే సీతంపేట ఏరియా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉమావాణి, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న ఉచిత మెగా వైద్య శిబిరం



**గరుగుబిల్లి ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :** పార్వతీపురం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహించడం జరుగుతోందని లైన్స్ క్లబ్ సభ్యులు నల్ల మధుసూదన రావు తెలిపారు. ఈమేరకు గరుగు బిల్లిలో గురువారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు. పార్వతీపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చింతల చలపతి రావు, కార్యదర్శి బలగ వెంకటస్వామినాయుడు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఉచిత మెగా వైద్య శిబిర ముసు శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించడం జరుగు తుందన్నారు.నిష్ణాతులైన వైద్యుల చే ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహించను న్నామని పేర్కొన్నారు.వైద్య శిబిరం లో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ యాళ్ల వివేక్, స్త్రీ ప్రసూతి వైద్యులు డాక్టర్ యాళ్ల వెంకట పద్మజ, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ భోగి ఈశ్వరరావు, డాక్టర్ గుంట్రెడ్డి వాసుదేవరావులు, డాక్టర్ పి బి పి ఆర్ నాయుడు (నాని), నల్లా దుర్గా ప్రసాద్, డాక్టర్ ఎన్ ఎం కె తిరుమల ప్రసాద్ లు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అదే విధంగా డాక్టర్ కె శ్రీరేఖ, డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు, డాక్టర్ పి జె నాయుడు, డాక్టర్ పి వసంత్ కుమార్, డాక్టర్ జి భానుప్రసాద్, డాక్టర్ డి శకుంతల, డాక్టర్ గొల్లు శ్రావణ్ కుమార్, డాక్టర్ కున్ మున్ సాహు, డాక్టర్ జి స్నిగ్ధ, డాక్టర్ జ్యోత్స్న లాల్, డాక్టర్ బి సతీష్, డాక్టర్ బి గౌరీశంకర్ లు తని ఖీలు నిర్వహించడం జరుగుతుంద న్నారు.ఈమేరకు పార్వతిపురం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న ఉచిత మెగా వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని నల్ల మధుసూదన రావు కోరారు.

# బోరుబావుల మరమ్మత్తులపై దృష్టి పెట్టిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

**- "సూర్య"దినపత్రిక కథనంకు స్పందన - స్పందించిన మండల ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** మరమ్మతులకు గురైన మంచి నీటి బోరు బావులు పట్ల తీవ్ర నిర్లక్ష్యం "సూర్యదినపత్రిక" లో బుధవారం ప్రచురితమైన వార్తకు మండల ఆర్ డబ్ల్యూఎస్ అధికా రులు స్పందించారు.బోరు బావుల మరమ్మత్తులకు సంబంధించి బుధవారం సూర్య దినపత్రికలో తమకు ఎవరు ఏమి చేస్తారన్న ధీమాతో గరుగుబిల్లి మండల బోర్ మెకానిక్ లు వస్తే వారంకు ఒక సారి లేదా పది రోజులకు ఒకసారి విధుల కు హాజరవుతున్నారన్న విషయంపై మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజ నీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు స్పందించి మండలం మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధి లో మరమత్తులకు గురైన బోరు బావుల వివరాలను సేకరించారు. తక్షణమే గ్రామ పంచాయతీల వారిగా మరమ్మత్తులకు గురైన బోరుబావుల వివరాలను సేకరించి మెరుగుపరిచేందుకు తగు చర్యలు చేపట్టాలని బోర్ మెకానిక్‌లను ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ గోపి గౌరీ శంకర్రావు ఆదేశించారు.ఈమేరకు కొంకడివరం పంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మరమ్మ తులకు గురైన మంచినీటి బోరు బావిని మెరుగుపరిచేందుకు గురువారం బోర్ మెకానిక్ లు అవసరమైన చర్యలు చేపట్టారు. అదే విధంగా బోరు మెకానిక్ లు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంకు వచ్చిన అనంతరం ఏ గ్రామంకు వెళుతున్నాము అనే విషయమును మూమెంట్ రిజిస్టర్ (కదలికల నమోదు పుస్తకం)ను ఆర్ డ బ్ల్యూ ఎస్ అధికారులు తగు చర్యలు చేపట్టాల్సి ఉంది.బోర్ మెకానిక్ లకు సంబంధించి మూమెంట్ రిజిస్టర్ పెట్టడం వల్ల బోర్ మెకానిక్‌లు విధులకు సక్ర మంగా హాజరవుతారని పలువురు పేర్కొంటున్నారు.మూమెంట్ రిజి స్టర్ (కదలికల నమోదు పుస్తకం) పెట్టని యెడల ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారులు విమర్శ లకు గురికావాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

## "చలో విజయవాడ" విజయవంతం చేయండి-యుటిఎఫ్



**సీతానగరం ఫిబ్రవరి 12 మెజార్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 17న ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జరుప తలపెట్టిన" చలో విజయవాడ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటిఎఫ్ సీతానగరం మండల శాఖ విజ్ఞప్తి చేసింది. మండలంలోని అంటిపేట ప్రాథమిక పాఠశాల వద్ద ఈరోజు ఉదయం రణభేరి-2.౦ పేరుతో పోస్టర్ ను యుటిఎఫ్ నాయకులు విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి బొత్స ప్రసాదరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు కాపాడడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 12 వ పి ఆర్ సి ని ఏర్పాటు చేయాలని, పెండింగ్ డిఏలు చెల్లించాలని, 29% ఐ ఆర్ ప్రకటించాలని పై డిమాండ్ల సాధన కోసమే "ఛలో విజయవాడ" కార్యక్రమాన్ని చేపట్టామని కావున మండలంలోని ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. మండల శాఖ అధ్యక్షులు మర్రాపు గోవిందరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ మండల కోశాధికారి దోకల వెంకటరమణ, యుటిఎఫ్ మండల కౌన్సిల్ సభ్యులు గొర్లిపోలి నాయుడు, బలగ ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**- దేశ వ్యా ప్త సమ్మె సందర్భంగా పాలకొండ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, మానవ హారం, తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన సభ**



**పాలకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టిన సార్వత్రిక సమ్మె పాలకొండలో విజయవంతమైంది. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కోట దుర్గమ్మ ఆలయం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో భారీ మానవహారం ఏర్పాటు చేసి, తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఎన్జీవోస్ ప్రతినిధి బృందం తమ పూర్తి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. హిమప్రభ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. గౌరీశ్వరి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కాద రాము, అర్తమూడి లక్ష్మణరావు, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వై. శ్రీనివాసరావు, ఏపీఎస్ఆర్టీసీ ఎన్డబ్ల్యూఎఫ్ పాలకొండ డిపో నాయకులు బివి రావు ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఈ పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. కార్పొరేట్ అనుకూల విధానాలను మానుకోవాలని, దేశవ్యాప్తంగా 45 కోట్ల మంది ఈ రోజు సమ్మెలో పాల్గొని తమ నిరసన గళాన్ని వినిపించారని తెలిపారు. తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేయాలని, లేనిపక్షంలో ప్రజల మద్దతుతో ఐక్య పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ప్రధానంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల రద్దుతో పాటు, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని నాయకులు డిమాండ్ చేశారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధరలపై చట్టం చేయాలని, కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. పాత ఉపాధి హామీ పద్దతిలోనే 200 రోజుల పని దినాలు కల్పించి, రోజువారీ వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, వారికి కనీస వేతనాలు అమలు చేస్తూ రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఆటో, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, పెరిగిన భారీ పెనాల్టీల వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ సమ్మెలో ఆటో, టాక్సీ, రైస్ మిల్ వర్కర్లు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, వీఆర్ఎలు, మున్సిపల్ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, వెలుగు వివోఏలు, స్కూల్ ఆయాలు, శానిటేషన్ కార్మికులు, నైట్ వాచ్మెన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు దూసి దుర్గారావు, ఏ భానుచందర్, మజ్జి వీరం నాయుడు, బబ్బాది శివ, జి జెస్సీ బాయ్, జి శారద, కె శారద, చిట్టమ్మ, లక్ష్మి, సిహెచ్ సంజీవి, పి వేణు, వై హరిబాబు, పి రాము, జి మన్మధరావు, జి సత్యం, బి రామయ్య, ఏఎస్ నాయుడు పాల్గొన్నారు. అలాగే ఏపీ ఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర రావు, గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్పనాదం, డివిజన్ అధ్యక్షులు ఈశ్వరరావు తదితర ప్రతినిధులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలి.. లేబర్ కోడ్‌ను అమలు చేయాలి

## – కదం తొక్కిన గిరిజన మహిళలు – సిఐటీయు జిల్లాధ్యక్షులు దావాల రమణారావు డిమాండ్






**సీతంపేట (మేజర్ న్యూస్) :** ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షిస్తూ , లేబర్ కోడ్ ను అమలు చేయాలని సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు దావాల రమణా రావు డిమాండ చేశారు. దేశ వ్యాప్తంగా గురువారం తలపెట్టిన సమ్మెకు అంగన్వాడీలు ఆశ వర్కర్లు, సిఎఫ్‌లు పెద్ద ఎత్తున పాల్గొని సీతంపేట పుర వీధుల్లో కదం తొక్కారు. ఈ సందర్భంగా రమణా రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ పెద్దలకు కొమ్ము కాస్తుందని ఎద్దేవా చేశారు. కార్మికలను విస్మరిస్తే శ్రీలంక, మెక్సికో ప్రభుత్వాలు దుస్థితి వస్తుందని గుర్తు చేశారు.గ్రామీణ ప్రాంతాలు వారికి ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని పునః పరిశీలన చేయాలన్నారు. అలాగే కొత్త లేబర్ కోడ్ వల్ల కనీస వేతనాలు ,ఉద్యోగ భద్రత కనుమరుగు అవుతున్నారు. సిఐటియు కార్యాలయం నుండి సీతంపేట మెయిన్ రోడ్ లో భారీ ర్యాలీ జరిపారు.

అనంతరం బస్ స్టాండ్ వద్ద మానవ హారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు అప్పారావు, భాస్కరరావు, సాంబయ్య, కాంతారావు, లక్ష్మణరావు, సురేష్, అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు పార్వతి, అంజలి, దర్శమి తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం

## సీతానగరంలో కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..!




**సీతానగరం ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ :** దేశవ్యాప్త కార్మిక, కర్షక,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన దేశవ్యాప్త సమ్మె లో భాగంగా సీతానగరం మండలంలో కార్మిక సమ్మె విజయవంతమైంది! సమ్మె లో భాగంగా గురువారం మండల కేంద్రంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు,వామపక్షాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెన్నెల రామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సభలో సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకట రమణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలు దేశ సార్వభౌమత్వాన్నీ ప్రజాస్వామ్య విలువలను సర్వనాశనం చేస్తున్నాయని విమర్శించారు. స్వాతంత్ర పూర్వం నుండి దేశంలో అమలు జరుగుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి,కొత్తగా 4లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి కార్మికులు,ఉద్యోగులు హక్కులను హరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపశమనం గా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు నిధుల కోతను విధించిందని, 90% కేటాయించాల్సిన నిధులను 60% శాతానికి తగ్గించి రాష్ట్రాలపై భారం మోపుతున్నదని పరోక్షంగా ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నదని విమర్శించారు. ఇటీవల అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందం వలన భారతదేశ వ్యవసాయ రంగం పూర్తిగా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.. దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు,మోడీ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఈనాటి సమ్మె చరిత్రలో ఎన్నడూలేని విధంగా జయప్రదం అయిందని సుమారు 30 కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారని ఇ ప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడి సామాన్యలు, కార్మిక ఉద్యోగ, కర్షక ,వ్యవసాయ కార్మిక వర్గాలకు అనుకూలమైన విధానాలను అవలంబించాలని డిమాండ్ చేశారు. లేని యెడల బీజేపీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, రైతు సంఘం నాయుకులు రెడ్డి లక్షుం నాయుడు, కౌలు రైతు జిల్లా కార్యదర్శి రెడ్డి రవణ మూర్తి, సిహెచ్, క్రిష్ణ,అంగన్వాడీ ప్రాజెక్టు నాయుకులు యం, సత్యవతి,సునీత, జయలక్ష్మి, ఆశా వర్కర్స్ జెరూష,ఆర్, లక్ష్మి, గ్రీన్ అంబాసిడర్ జిల్లా నాయుకులు జలుమూరు గౌరులి తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో ముక్తి,మోక్షం

## – ఈ నెల 15వ తేదీన మహా శివరాత్రి పర్వదినం – జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహాశర్మ – శివ అంటే శుభములు కలుగు చేసేవాడు ఆ నీలకంఠుడు





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి మాఘ మాస బహుళ చతుర్దశి నాడు వచ్చే అత్యంత పవిత్రమైన మహా రాత్రి.శివపార్వతుల కళ్యాణం జరిగిన రోజని, శివుడు లింగోద్భవము చేసిన రోజని, మరియు హాలాహలాన్ని మింగి నీలకంఠుడుగా మారిన రోజని నమ్ముతారు.భక్తులు ఉపవాసంతో పాటు జాగరణ చేసి బిల్వ దళాలతో అభిషేకం చేస్తారు. ఈనెల 15వ తేదీన ఆదివారం మాఘ బహుళ చతుర్దశి మహాశివరాత్రి పర్వదినం అని, శివరాత్రి నాడు శివనామస్మరణ చేస్తే ముక్తి మోక్షము కలుగుతా యని వేమకోటి జ్యోతిషాల యం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య ,సంఖ్యాశాస్త్ర విశారద ,సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత మరియు ఆరామద్రావిడ విశాఖపట్నం శాఖ సంఘ అధ్యక్షులు వేమకోటి సుబ్బ లక్ష్మీనరసింహాశర్మ వివరించారు.శివ అంటే శుభములు కలుగ చేసేవాడు.

హర అంటే పాపములు పోగొట్టేవాడు, శంకర అంటే సుఖము ఇచ్చేవాడు, అదే విధముగా బోలా శంకరుడు కోరిన కోరికలు తీర్చేవాడు, ముక్తిని ప్రసాదించేవాడుగా పురాణాలు చెబుతున్నాయన్నారు. శివుడుని లింగ స్వరూపముగా కొలుస్తాము. లయ నాత్ లింగ ముచ్యతే అంటే జగత్తుని అంతటిని తనలో లీనం చేసుకునేవాడు శివుడికి మంత్ర తంత్రములు అక్కరలేదు గుప్పెడు మారేడు పత్రి, చెంబుడు గంగాజలం ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రం చాలునని పేర్కొన్నారు.ఆది గురువు ఆది భిక్షువు ఆదియోగి కూడా ఆ పరబ్రహ్మ సచ్చిదానంద స్వరూపుడే విభూది ధారణ వలన రక్షణ మరియు అష్ట ఐశ్వర్యములు సిద్ధిస్తాయని పురాణాలు చెబుతున్నాయన్నారు.ఈ మహాశివరాత్రి నాడు ఎవరైతే ఉపవాసము జాగరణ అభిషేకము శివనామస్మరణతో రోజంతా గడుపుతూ శివాలయ దర్శనం చేసుకుంటారో వారికి సప్త జన్మల పాపాలు పోయి శివానుగ్రహము వలన అష్టైశ్వర్యములు కలుగుతాయని తెలిపారు. మహాశివరాత్రి రోజున భక్తులు శివాలయాలను దర్శించుకోవాలని జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీ నరసింహాశర్మ కోరారు.

# పాలకొండలో సమ్మెకు ఏపీఎన్జిఒ సంఘం మద్దతు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియన్ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపుమేరకు ఏపీ ఎన్జీ జిఓ సంఘ రాష్ట్ర జిల్లా ఆదేశాల ప్రకారంగురువారం సిఐటియు తలపెట్టిన సమ్మె కార్యక్రమానికి ఏపీ ఎన్జీ జీవో సంఘ పాలకొండ తరపున గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్పనాథం, అధ్యక్షులు పైల ఈశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర రావు, ఉపాధ్యక్షులు జి.నాయుడు సంయుక్త కార్యదర్శి బి.ప్రశాంత్, పాలకొండ ఎమ్మార్వో ఆఫీస్ డిప్యూటీ తాసిల్దార్ వెంకట్రావు మరియు పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

# గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి

## – ప్రతి గ్రామ పంచాయతీలో కమిటీలు నియమించాలి – మండల స్థాయి వైసీపీ సమావేశంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర విమర్శల వర్షం



**మక్కువ, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్) :** గ్రామస్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామ స్థాయి కమిటీలు అధిష్టానం పిలుపుమేరకు నియమించాలని రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం పీడికి రాజన్నదొర పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం స్థానిక పద్మశ్రీ థియేటర్లో మండల పార్టీ అధ్యక్షులు మావుడి రంగునాయుడు, రాష్ట్ర కార్యదర్శి, జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల స్థాయి వైసిపి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో పార్టీ బలంగా ఉండాలని, పార్టీని గ్రామస్థాయి నుండి మరింత బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్టానం గ్రామస్థాయి కమిటీలను నియమించాలని సూచించడం జరిగింది. వారి సూచనల మేరకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో తొమ్మిది నుండి 20 మంది అంతకుమించి సరే కమిటీలు నియమించాలని సూచించారు. గ్రామ స్థాయి కమిటీల్లో అన్ని వర్గాల నుండి సభ్యులుగా నియమించాలని సూచించారు. కమిటీ నియమకాలను పది రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు.

**ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం :**

ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం , ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర విమర్శించారు. రైతులకు సక్రంగా ఎరువుల అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. రైతు భరోసా సక్రంగా అందించలేకపోయారు. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలు ఇచ్చారు.? తీరా అధికారులకు వచ్చిన తర్వాత ఇంతవరకు ఏ ఒక్కరికి నిరుద్యోగ భృతి అందించలేదని ఆయన విమర్శించారు. ఆడబిడ్డ నిధులు ఎగ్గొట్టారు. ఇలా మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. 2014 -2019 మధ్య అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం మక్కువ - సాలూరు మధ్య రోడ్డు నిర్మించాల్సిఉంది. కానీ అప్పట్లో రోడ్డు నిర్మించలేకపోయారు. తమ ప్రభుత్వం హయాంలో ఈ రోడ్డు నిర్మాణానికి 55 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. మక్కువను సుందరంగా తీర్చిదిద్దుతామని స్థానిక నాయకులు కోరిక మేరకు మక్కువ ప్రధాని రోడ్డు విస్తరణకు మరో పదకొండు కోట్ల రూపాయలు అప్పట్లో మంజూరు చేయడం జరిగింది. మరి ఇప్పుడు ప్రభుత్వం కేవలం 2.65 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఎంతవరకు రోడ్డు నిర్మిస్తారో.? అని ఆయన విమర్శించారు.? మక్కువ ప్రధాని రోడ్డు నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదు. రోడ్డు నిర్మించడాన్ని తాము, తమ నాయకులు స్వాగతిస్తున్నాము. గిరిజన శాఖ నిధులు మక్కువ రోడ్డు కు ఏలా మంజూరు చేశారో.? అవకాశం వచ్చినప్పుడు తాను ఆ శాఖ అధికారులను ప్రశ్నిస్తానని అన్నారు. నాడు విమర్శించిన జనసేన నాయకులు ఇప్పుడు ఏమయ్యారని ఆయన జనసేన నాయకులను ప్రశ్నించారు.?

# రావికమతం కూటమిలో చిచ్చుపెట్టిన బి. ఎన్ రోడ్డు పనులు పునః ప్రారంభం



**రావికమతం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** కూటమి ధర్మానికి విరుద్ధంగా వ్యవహరించడం జనసేన పార్టీ నాయకులు మానుకోవాలని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండనాయుడు హితవు పలికారు. బుధవారం ఆయన నేటి దినపత్రిక సూర్యతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రోలుగుంట నుంచి వెంకన్నపాలెం వరకు ఉన్న బి ఎన్ రోడ్డు పనులు ప్రారంభానికి ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు, ఆర్ అండ్ బి శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణబాబు , కాంట్రాక్టర్ తో పలు పర్యాయాలు ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు చర్చలు నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. దీని ఫలితంగా ప్యాకేజీ లో ఉన్న ఈ రోడ్డును విడగొట్టి పనులు పునః ప్రారంభానికి కాంట్రాక్టర్ ను ఒప్పించిన విషయం కూడా తెలిసిందే అన్నారు. ఇంత కష్టపడి సాధించిన రోడ్డు పనులు కొత్తకోటలో బుధవారం ప్రారంభించే సమయంలో కనీసం ఎమ్మెల్యే రాజును ఆహ్వానించలేదని, ఎమ్మెల్యే కృషి వలన రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని జనసేన నాయకులు ప్రకటన కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా వాస్తవాలను జనసేన నాయకులు ఒప్పుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ కోట నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

# మూలపేటలో సీసీ రోడ్డుకి కాండ్రేగుల గాంధీ భూమి పూజ



**మునగపాక, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** మండలం లో మూలపేట పంచాయతీలో స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారం తో ఎన్ఆర్ఈజీఎస్ మ్యాచింగ్ గ్రాంట్ క్రింద 19 లక్షల రూపాయలు నిధులు తో బుధవారం కూటమి నాయకులు ఆధ్వర్యంలో రోడ్డు కి భూమిపూజ జనసేన నాయకులు కాండ్రేగుల గాంధీ,కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు, ఈ సందర్భంగా కాండ్రేగుల గాంధీ మాట్లాడుతూ శాసనసభ్యులు ఎమ్మెల్యే విజయకుమార్ సహకారంతో మా గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తుందని, అత్యధికంగా నిధులు మంజూరు చేస్తున్నందున మా గ్రామం తరపున ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీశెట్టి గంగ అప్పలనాయుడు, మండల కూటమి నాయకులు టెక్కలి పరశురాం ,పెంటకోట విజయ్, అనకాపల్లి అవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, ఆడారి వెంకట , ఆడారి జనార్దన్ రావు ,పంచాయతీ వార్డు మెంబర్లు, ఎల్లపు నాయుడు,సెక్రటరీ ముల్లేటి గంగాధర్ గారు,,టిడిపి నాయకులు ఆడారి కాశీ రావు గారు, శరగడం నాగేశ్వరరావు, కాండ్రేగుల ఆదినారాయణ, బిసెట్టి నాగేశ్వరరావు, ఆడారి శంకర్, రామలక్ష్మణరావు, కాండ్రేగుల పురుషోత్తం, కోయిలాడ సత్యనారాయణ, అలంక అప్పలరాజు గ్రామ పెద్దలు ,ఆడారి, నూకరాజు బీశెట్టి పైడికొండ కాండ్రేగుల రాము కాండ్రేగుల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఇంటి పైన సోలార్ రూఫ్ టాప్ అమర్చుకోవాలి : ఏఈ శ్రీనివాసరావు



రావికమతం ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్: ప్రతి ఒక్క ఇంటి యజమాని సోలార్ రూఫ్ టాప్ అమర్చుకోవాలని మండల ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు కోరారు. మండలంలో గుడ్డిప గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సోలార్ విద్యుత్ ఉత్పత్తి పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రాను రాను జల విద్యుత్ అణు విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోతుంది అన్నారు. భవిష్యత్ తరాలకు వెలుగులు నిలుచుటకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ఉత్పత్తికి గృహ యజమానులకు భారీగా రాయితీలు ప్రకటించిందని చెప్పారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి వలన సంబంధిత ఇంటి యజమాని ఉపయోగించే విద్యుత్ అవసరాలు తీస్తుందని వివరించారు. ఇంకనూ మిగిలిపోయిన విద్యుత్తును తాము కొనుగోడు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మాల గణేశ్వరరావు, వీఆర్వో బంటు బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలి

## - ఎస్సై పి ప్రసాద్ రావు, తహసీల్దార్ పి సత్యనారాయణ



**మునగపాక, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** మండలంలో పలు గ్రామాలలో ప్రసిద్ధి చెందిన దేవాలయాలలో గురు వారం మండల తహసీల్దార్ పి సత్యనారాయణ, ఎస్సై పి ప్రసాదరావు, మరియు దేవస్థానం ఈవో బుధవారం కలిసి నాగులపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం అలాగే వద్రపల్లి గ్రామంలోని శ్రీ దక్షిణకాశి విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్శన సందర్భంగా రాబోయే మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని భద్రతా బందోబస్తు మరియు ఇతర ఏర్పాట్లపై సమగ్ర ప్రణాళిక రూపొందించడం జరిగింది. వద్రపల్లి ఆలయంలో ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటుచేయబడినట్లు తెలియజేశారు. అలాగే నాగులపల్లి ఆలయంలో కూడా రేపటిలోగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని దేవస్థానం ఈవో తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడానికి సంబంధిత అధికారులు చర్యలు చేపడుతున్నారు. అలాగే టి. శిరసపల్లి, పాటిపల్లి, మూలపేట, దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ వారికి ఎస్సై పి ప్రసాదరావు సూచించారు, ఈ కార్యక్రమంలో మూలపేట సర్పంచ్ బి శెట్టి గంగ అప్పలనాయుడు, వాద్రాపల్లి శివాలయం ట్రష్టి సూరిశెట్టి పరమేశ్వరరావు, సూరిశెట్టి శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## రైతు, కార్మిక దేశవ్యాప్త సమ్మె సందర్భంగా భారీ ర్యాలీ, సిఐటియు

అచ్చుతాపురం ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్..కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు, రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఈరోజు



లేబర్ కోడ్ లు వల్ల కార్మికులకు ఉరి అనే వినూత్న కార్యక్రమం నిర్వహించి అచ్చుతాపురంలో భారీ ర్యాలీ , సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, కౌలు రైతు సంఘం నాయకులు కే రామ సదాశివరావు, మండల కన్వీనర్ కే సోము నాయుడు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు రద్దయ్యేంతవరకు పోరాడుతామని కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని రైతులు పండించే పంటలుకు గిట్టుబాటు ధర కల్పించి నూతన విద్యుత్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు నారాయణమ్మ వరలక్ష్మి సత్యవతి ,ఆశా యూనియన్ నాయకులు ఉమ్మడి దేవుడమ్మ మంగమ్మ ,వీఆర్ఏ నాయకులు శివలింగ కృష్ణ గాలి పరదేశి నాయుడు, ప్రైవేట్ స్కూల్స్ నాయకులు బొడ్డెడ రామ్కుమార్, కౌలు రైతు సంఘం నాయకులు శరగడం రామనాయుడు, ఆటో యూనియన్ నాయకులు కర్రినాయుడు తట్టా రాజు ,ఐకెపి నాయకులు లావణ్య దేవి, పంచాయతీ కార్మికులు శ్రీరాములు నాగమణి ,ఎస్ ఈ జడ్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్లమారమ్మతల్లి జాతర



**మాకవరపాలెం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారం సర్పానదీ తీరంలో కొలువైన నల్ల మారమ్మ తల్లి జాతరను గురువారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా అమరావతి ట్రావెల్స్ యాజమానులు వాడపల్లి వెంకటరాజు (చిన్న), వాడపల్లి సన్యాసిరాజు (పెద్ద) వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. నిర్వాహకులు ఈశ్వరరావు, చిన్న, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటికల వెంకటరమణ, గ్రామ సర్పంచ్ పోలిరెడ్డి రమణ, తదితరులు ఈ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మాకవరపాలెం లో రోడ్లకు శంకుస్థాపన చేసిన

## - టిడిపి యువ నాయకుడు రాజేష్ బాబు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గంలో మాకవరపాలెం పంచాయతీకి అత్యధిక నిధులు మంజూరు చేసి పంచాయతీని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు సర్పంచ్ శిరీష ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మాకవరపాలెం గ్రామంలో 5వ వార్డ్ రింగ్ రోడ్డు రుత్తల చిన రాంబాబు మిల్లు దగ్గర నుండి కాలనీలో కృష్ణ గుడివరకు 30 లక్షల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష మాట్లాడుతూ మాకవరపాలెం చరిత్రలో అత్యధిక నిధులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంజూరు చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లంపల్లి శిరీష, టిడిపి నాయకులు నాని, అల్లు రామనాయుడు, అల్లం పల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల

**–లోకేష్ కృషితో విద్యార్థులకు మేలు – ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు**



అచ్యుతాపురం, ఫిబ్రవరి 11, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన అచ్చుతాపురం లో గల తమ ఆఫీసు నందు ఓ ప్రకటన ద్వారా తెలియపరిచారు ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చొరవతో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల కింద మొత్తం రూ.1200 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ప్రగడ రాజు అన్నారు,విడుదల చేసిన నిధులు: రూ.1200 కోట్లు నిధుల విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజుల సమస్యకు గణనీయమైన ఊరట లభించనుంది. ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమ చదువులను మధ్యలో ఆపకుండా కొనసాగించేందుకు ఇది పెద్ద తోడ్పాటుగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ సమయానికి అందించడం ద్వారా విద్యార్థుల్లో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందుతుందని, ఉన్నత విద్యను ప్రోత్సహించే దిశగా ఇది బలమైన సంకేతమని తెలిపారు. విద్యార్థుల సమస్యలను సున్నితంగా గుర్తించి, తక్షణ చర్యలు తీసుకుంటున్న మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఏ విద్యార్థి భవిష్యత్తుకూ అడ్డంకిగా మారకూడదనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం, ఉన్నత విద్యా అవకాశాల విస్తరణ, పారదర్శక పాలన ఈ మూడు లక్ష్యాల దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు అన్నారు.

## రద్దు చేసిన జర్నలిస్టుల చట్టాలను పునరుద్ధరించాలి

**– ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్**




అనకాపల్లి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: రద్దు చేసిన జర్నలిస్టుల చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు భీమరశెట్టి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ల ఆందోళన కార్యక్రమంలో అనకాపల్లి జర్నలిస్టులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లు తీసుకువచ్చిందన్నారు. కేంద్రం రద్దు చేసిన చట్టాలలో జర్నలిస్టులకు సంబంధించిన వర్కింగ్ జర్నలిస్ట్ యాక్ట్ 1955, పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్ 1958 కూడా ఉన్నాయని అవి జర్నలిస్టుల స్థితిగతులు, జీతాలు ఇతర సౌకర్యాల గురించి ఇవి ప్రస్తావిస్తాయని, అయితే ఈ చట్టాల రద్దుతో జర్నలిస్టుల ఉనికికే ప్రమాదం ఏర్పడిందని, దీనిపై బలమైన పోరాటం చేయాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బి. కొండలరావు, అజయ్, పి.రామారావు, పీలా నాగ శ్రీను, పి. శేఖర్, వై. నాగు, జూమ్ శేఖర్, గంటా శ్రీనివాసరావు, సతీష్, సురేష్, దేవిడ్, రమేష్, సంజీవ్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**– బ్లాక్ స్పాట్ల వద్ద సంయుక్త తనిఖీలు – పోలీస్, రవాణా, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తాం**



కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే ప్రధాన ధ్యేయంగా కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన జంక్షన్లు, అత్యంత ప్రమాదకర ప్రాంతాలలో (బ్లాక్ స్పాట్స్) సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఉమ్మడి తనిఖీలు గులవరువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు, అనకాపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్ గోపిశెట్టి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ, అమృత గ్రీష్మ, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ, రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) డీఈ నరసింహమూర్తి, నేషనల్ హైవేస్ అథారిటీ (ఎన్.హెచ్.ఏ.ఐ) మేనేజర్ లక్ష్మణరావు, సీనియర్ ఇంజనీర్ వసంత సాయి, టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ, సత్యనారాయణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.అధికారుల బృందం మండలంలోని కశింకోట జంక్షన్, బయ్యవరం జంక్షన్, తాళ్ళపాలెం జంక్షన్, నర్సింగిబిల్లి, గొబ్బూరు,ఎన్.జి.పాలెం ప్రాంతాలలో పర్యటించి ప్రమాదాలకు గల కారణాలను క్షుణ్ణంగా విశ్లేషించారు. గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఆయా ప్రాంతాలలో రోడ్డు మలుపులు, సిగ్నలింగ్ వ్యవస్థ, రాత్రి సమయాల్లో వెలుతురు సౌకర్యాలను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు గాను అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టడం, జంక్షన్ల వద్ద అవసరమైన మెరుగుదల పనులు తక్షణమే చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్, రవాణా, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి శాఖలు నిరంతరం సమన్వయంతో పనిచేస్తూ ప్రయాణికుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు మాట్లాడుతూ రహదారి భద్రతలో భాగంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అతివేగం, అజాగ్రత్త, నిబంధనల ఉల్లంఘన వల్ల విలువైన ప్రాణాలు కోల్పోకుండా, పోలీసు, రవాణా శాఖలకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల

**– లోకేష్ కృషితో విద్యార్థులకు మేలు – తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ**



మునగపాక, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మునగపాక లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చొరవతో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల కింద మొత్తం రూ.1200 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కర్రి సాయికృష్ణ అన్నారు,విడుదల చేసిన నిధులు: రూ.1200 కోట్లు నిధుల విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజుల సమస్యకు గణనీయమైన ఊరట లభించనుంది. ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమ చదువులను మధ్యలో ఆపకుండా కొనసాగించేందుకు ఇది పెద్ద తోడ్పాటుగా నిలుస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఏ విద్యార్థి భవిష్యత్తుకూ అడ్డంకిగా మారకూడదనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం, ఉన్నత విద్యా అవకాశాల విస్తరణ, పారదర్శక పాలన ఈ మూడు లక్ష్యాల దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని కర్రి సాయికృష్ణ అన్నారు.

## ఉత్తమ తహసీల్దార్ వెంకటరమణ కు సత్కారం



నర్సీపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: ఉత్తమ తహసీల్దార్ గా పురస్కార్ని స్వీకరించిన మాకవరపాలెం తహశీల్దార్ శ్రీ బాణం వెంకటరమణ గారిని మాకవరపాలెం మేజర్ పంచాయతీ సర్పంచ్ అల్లంపల్లి శిరీష శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనకాపల్లి జిల్లాలో మాకవరపాలెం తహశీల్దార్ బాణం వెంకటరమణ ఉత్తమ తహశీల్దార్ పురస్కారాన్ని స్వీకరించారు . ఈ పురస్కారాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా స్వీకరించారు. తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి మండలంలో భూ సమస్యలు నిజాయితీగా పరిష్కరించడంలోను మరియు భూమి రీ సర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్కరించడంలోనూ కీలకపాత్రను పోషించారని ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, గ్రామ పెద్దలు, రుత్తల నాని, రుత్తల రమేష్, అల్లంపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బూడి వెంకునాయుడుకు ఘన నివాళులు



దేవరాపల్లి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: తారువ మాజీ సర్పంచ్ స్వర్గీయ బూడి వెంకునాయుడు 20వ వర్ధంతి కార్యక్రమాన్ని తారువలో గురువారం అతని కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకునాయుడు చిత్రపటం వద్ద ఆయన తనయుడు మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు, రమణమ్మ దంపతులు, వైఎస్సార్సీపీ మహిళా విభాగం జోన్–1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లె అనురాధ తదితర కుటుంబ సభ్యులు నివాళులర్పించి, పుష్పాంజలి ఘటించారు. స్థానిక గ్రామ పెద్దలు, ప్రజలు ఘనంగా నివాళులర్పించి, గ్రామాభివృద్ధికి సుదీర్ఘ కాలం పాటు ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం గ్రామస్తులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మలిరెడ్డి మహలక్ష్మీ నాయుడు, దోకల ఎరుకునాయుడు, బవిరిశెట్టి సతీష్, వర్రి గోవింద, కొమ్మునాపల్లి ప్రసాద్, చొప్పా శ్రీను, రెడ్డి అచ్యుతరావు, పెనగంటి సన్యాశినాయుడు తదితర్లు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి భద్రతపై అధికారుల పరిశీలన



**గొలుగొండ, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం దారమట్టం గ్రామంలోని శ్రీ దార మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 15, 16 తేదీల్లో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు, రూరల్ సీఐ రేవతమ్మ, ఎస్ఐ రామారావు ఆలయాన్ని సందర్శించి బందోబస్తును పరిశీలించారు. క్యూలైన్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. భక్తులు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

## దేశ వ్యాప్త సమ్మెలో పెద్దఎత్తున పాల్గొన్న కార్మికులు



**కొత్తూరు, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘాలు పిలుపు మేరకు గురువారం నిర్వహించిన సమ్మెలో పెద్ద ఎత్తున అంగన్వాడీ లు , ఆశా వర్కర్లు మిల్లు కార్మికులు తో సహా వివిధ వర్గాల కు చెందిన కార్మికులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక కార్యకలాపాలు వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తూ ఊరేగింపు చేపట్టారు.పుర వీధుల్లో సాగిన ఊరేగింపు నాలుగు రోడ్లు జంక్షన్ చేరుకొని మానవహారం ఏర్పడి ఆందోళన చేపట్టారు. 44కార్మిక చట్టాలు, నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు కేంద్రప్రభుత్వం వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఆందోళన చేపట్టారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి నిధులు తగ్గించి నీరు గార్చడం పై ఆందోళన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు యూనియన్ , అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ , భవన నిర్మాణ కార్మికులు , పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు, సిటు కన్వీనర్ పనస రమేష్ ఆధ్వర్యంలో భారీ నిర్వహించారు

## చిన్నాపురంలో పద్మనాభం పోలీసులు తనిఖీలు



**పద్మనాభం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం సిపి ఆదేశాల మేరకు పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్నాపురం గ్రామంలో ఉదయం 6 గంటలకు సబ్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ఈ సెర్చ్ లో భాగంగా తమ సిబ్బందితో కలిసి సరైన పత్రాలు లేని 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. పద్మనాభం లో ఉన్నటువంటి ప్రజలందరూ తమ యొక్క వాహనాలకు రికార్డులు సరి చూసుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన ఉపేక్షించేది లేదని, శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేటటువంటి ఏ స్థాయి వ్యక్తులనైనా సహించేది లేదని పేర్కొన్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న మూడు ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు చూపించడంతో ఆర్థిక వాహనాలను విడిచిపెట్టినట్లు సిఐ తెలియజేశారు.ఈ సెర్చ్ లో సబ్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నట్లు సీఐ తెలిపారు.

## మరిడిమాంబ అమ్మవారిని దర్శించిన భరత్ కుమార్



**అనకాపల్లి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** స్థానిక 82 వ వార్డు విజయరామరాజుపేట ప్రాంతంలో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి ఉత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి మలసాల కుమార్ రాజా, పట్టణ వైయస్సార్ సిపి అధ్యక్షులు, 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి జానకి రామ రాజు సునీత దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి దుశ్శాలువాలతో సత్కరించు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు జాజుల రమేష్, నూకంభిక దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, వైఎస్సార్సీపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమ్మె విజయవంతం: సిఐటియు



**నరసన్నపేట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** కార్పొరేట్ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ విత్తనాల సవరణ బిల్లులను వ్యతిరేకించాలని రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉపాధి పథకంలో మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్లతో నరసన్నపేటలో సమ్మె విజయవంతమైంది. సమ్మె సందర్భంగా నరసన్నపేట స్థానిక ఎండిఓ ఆఫీస్ వద్ద నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ ప్రదర్శన ,సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వై చలపతిరావు మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా కార్పొరేట్ అనుకూల కార్మిక వ్యతిరేక చట్టాల వలన కార్మికుల బతుకులు కట్టు బానిసలుగా చేసే విధానాలను కార్మిక వర్గం త్రిప్పి కొడుతున్నామని పేర్కొన్నారు విద్యుత్ చట్ట సవరణ బిల్లు తారీఫ్ పేరుతో ప్రజలపై బారాల మోపుతున్నారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా కార్పొరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలు తీసుకురావడం వలన వ్యవసాయ రంగం సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. స్కీం వర్కర్లకు అంగన్వాడి ,ఆశ, మధ్యాహ్న భోజనం వీఆర్వో ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ,కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని ఆవేదన వ్యక్తపరిచారు. బాగున్నా నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం అమలు చేయాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలాకి మండల కన్వీనర్ కాల నరసింహ ఎలక్ట్రీషన్ యూనియన్ నాయకులు తలసముద్రం మోహన్ రావు అంగన్వాడి యూనియన్ నాయకులు సరోజినీ భాగ్యలక్ష్మి మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం నాయకులు రాధా కాంతమ్మ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు త ర్ల లక్ష్మణరావు లిడారి అక్కనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వంశధార నిర్వాసితుల పై పెట్టిన కేసులు ఎత్తివేయండి

### – శాసన సభలో గళమెత్తిన పాతపట్నం ఎమ్మెల్యే గోవిందరావు – శాసన సభద్వారా ప్రభుత్వం దృష్టి కి నాలుగు ప్రధాన సమస్యలు



**కొత్తూరు, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** వంశధార నిర్వాసితుల త్యాగఫలితం గా 95శాతం ప్రాజక్టు పూరైన, సమస్యలు పరిష్కారానికి వారిపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శాసన సభలో ప్రభుత్వాన్ని కోరారు. చాలా మంది రైతులు, ప్రజలు త్యాగాలు చేసిన వారికి న్యాయం జరగలేదని ఆయన అన్నారు. సమస్యలు పై పోరాటం చేసిన వారిపై కేసులు పెట్టారని, నిర్వాసిత గ్రామాల్లో 20 ఎకరాలు భూమి గల రైతులు సర్వం కోల్పోయి చెన్నై , హైదరాబాద్ తదితర నగరాల్లో భవన నిర్మాణ కార్మికులు గా పనిచేస్తున్నారని ఆయన శాసన సభలో వెల్లడించారు. సర్వస్వం కోల్పోయి భవన కార్మికులుగా మారిన వారి పిల్లలు జీవనం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేసుకోవాలంటే వారిపై పెట్టిన కేసులు అడ్డువస్తున్నాయని ఆయన శాసన సభ దృష్టికి తీసుకు వచ్చారు.95 శాతం పూర్తి కావచ్చిన ప్రాజక్టు ప్రజలకు అంకితం చేయడానికి సిద్ధంగా ఉన్న త్యాగాలు చేసిన వారిపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలన్నారు.ప్రాజక్టు నిర్మాణంలో సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం చెల్లించగా నలుగురు నిర్వాసితులకు పరిహారం చెల్లించలేదని, అప్పట్లో వారికి తక్కువ గా ఉందని తీసుకోలేదని ఆ నలుగురికి కూడా పరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే కోరారు. ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ఐదు సెంట్లు స్థలం ఇచ్చామని అందులో వంద మందికి రెండు సెంట్లు స్థలం ఇవ్వడం జరిగిందని వారికి కూడా మిగిలిన మూడు సెంట్లు భూమి ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు మభ్యపెట్టి, 2013 భూ చట్టం అమలు చేస్తామని అధికారం లోనికి వచ్చిన తర్వాత ఆ చట్టం అమలు చెయకుండా కుటుంబానికి లక్ష రూపాయలు మంజూరు చేసిందన్నారు. ఆ పరిహారం కూడా వారి సానుభూతీ పరులకు ఇచ్చి దేశం పార్టీ సానుభూతీ పరులకు ఇవ్వలేదన్నారు. ఇలా పరిహారం అందని ముప్పై శాతం మందికి పరిహారం ఇవ్వాలని అన్నారు. ప్రధానంగా నిర్వాసితుల నాలుగు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే గోవిందరావు సభ ద్వార ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జీవీఎంసీ లో పలు విభాగాలను ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో పరిపాలన విభాగం, పలు విభాగాలను జీవీఎంసీ కమిషనర్ జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మతో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో ముందుగా పరిపాలన విభాగం లో ఉద్యోగుల పనితీరును కమిషనర్ పరిశీలించి ఉద్యోగుల విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు పొందుపరుస్తున్న ఫైళ్లను కంప్యూటర్ ద్వారా పరిశీలించారు. వారి యొక్క విధులకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. డిస్పాచ్ విధానం ఎలా ఉంది, ఏ ఏ అంశాలపై డ్రాప్ నోట్లను పొందుపరుస్తున్నారు,తపాళ్ల రిజిస్టర్లో ఇన్ వార్డ్,ఔట్ వార్డు అంశాలను ఎలా నమోదు చేస్తున్నారు, నిర్ణీత కాలంలో ఫైళ్లను పొందుపరుస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలిస్తూ పలుచోట్ల అధికంగా ఉన్న ఉద్యోగులను గమనించి పనులు అధికంగా ఉన్న సీట్ల వద్దకు మార్చాలని అదనపు కమిషనర్ కు కమిషనర్ ఆదేశించారు. విధి నిర్వహణలో ఉద్యోగులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని ,అలసత్వం వహిస్తే సహించేది లేదని ఉద్యోగులకు కమిషనర్ ఆదేశించారు

# సమ్మె విజయవంతం..

**- మూతబడిన పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం**

**- చాపరాయి జలపాతం నుంచి మండల కేంద్రం వరకు కార్మికులు భారీ ర్యాలీ**



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సమ్మె స్థానిక సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మండలంలో విజయవంతమైంది. ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి కార్మికులు సమ్మెలో పాల్గొనడంతో చాపరాయి జలపాతం మూతబడింది. అంగన్వాడీ కార్మికులు,ఆశ కార్యకర్తలు,యానిమేటర్లు, టూరిజం, మెడికల్, వివిధ ప్రభుత్వశాఖల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ తో పనిచేస్తున్న కార్మికులు పర్యాటక ప్రాంతం చాపరాయి జలపాతం నుంచి మండల కేంద్రం మూడు రోడ్లు జంక్షన్ మీదుగా. తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌బి పోతురాజు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయక పోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి సురేష్,సత్యనారాయణ, టీ సూర్యనారాయణ, అంగన్ వాడి సంఘం జిల్లా నాయకులు కె కొండమ్మ,మండల అధ్యక్షురాలు పవిత్ర, యానిమేటర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్,ఆశాకార్యకర్తలు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి పనులపై ప్రజావేదిక




**అరకులోయ, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజీఎస్) కింద చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రభుత్వ అధికారులు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు.స్థానిక మండల వెలుగు కార్యాలయం ప్రాంగణంలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను ఏర్పాటుచేసి ఉపాధి పనులు,ఖర్చుల వివరాలకు సంబంధించిన అన్ని రకాల అంశాలపై సంబంధిత అధికారులు క్షుణంగా తెలుసుకొని రికార్డులను పరిశీలించి సామాజిక తనిఖీ చేపట్టారు.2024-2025వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులకు గాను సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. వేతనాల రూపంలో 29 కోట్ల రూపాయలు,మెటీరియల్ రూపంలో 28 కోట్ల రూపాయల వంతున ఖర్చు పెట్టడం జరిగిందని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అధికారులు విలేకరులకు తెలిపారు. ప్రజావేదికలో ఫైన్ రూపములో10,000, రికవరీ 25,000, రెక్టిఫికేషన్ 36 లక్షలు రూపాయలు చేయమని ప్రజా వేదికలో తీర్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రొసీడింగ్ ఆఫీసర్ డాక్టర్ డి. విద్యాసాగర్,స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా, క్లస్టర్, మండల అధికారులు, సిబ్బంది, ఉపాధి వేతనదారులు, గిరిజన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమ్మెకు ఎన్జీవోల సంఘీభావం



**అరకులోయ, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** జాతీయ సార్వత్రిక సమ్మెకు ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ అధికారుల సంఘం (ఎన్జీవోస్) సంఘీభావం తెలిపింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ వద్ద నాన్ గెజిటెడ్, గెజిటెడ్ అధికారులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపుమేరకు ఏపీ రాష్ట్ర ఎన్జీ జీవో అసోసియేషన్ అధ్యక్షుడు ఆలపాటి విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శి డి.వి. హరమణ ఆదేశాల మేరకు ఏపీఎన్జీ జీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లకే. బొంజయ్య నేతృత్వంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీఎన్జీ జీవో అసోసియేషన్ కార్యవర్గం జాతీయ సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించి భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టింది.అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ కు ఎన్జీవోలు వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు ఏపీఎన్జీ జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్.ఆర్.బి. పాత్రుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణ అమలు చేయుటకై పిఆర్సీ కమిటీని ఈ శాసనసభ సమావేశాలలోనే ఏర్పాటు చేయాలని,పెండింగ్ డి ఎ బకాయిలను విడుదల చేయాలని,కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, పెన్షనర్లకు అదనపు క్వాంటం అమలు చేయాలని,పబ్లిక్ సెక్టర్ యూనిట్లకు, సొసైటీల ఉద్యోగులకు 62 సంవత్సరాలకు పదవి విరమణ అమలు చేయాలని, సిపిఎస్ ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన మెమో 57 ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లకే.బొంజయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు న్యాయపరంగా, చట్టపరంగా అందవలసిన అన్ని బెనిఫిట్స్ కల్పించవలసిందిగా కోరారు. అలాగే వివిధ ఉద్యోగ సంఘాలు, సభ్యులు అందరూ ఒకే మాట ఒకే బాట అంటూ కలిసికట్టుగా ఉద్యమాలు చేసి ప్రభుత్వానికి మన విన్నపములు తెలియజేసి, ప్రభుత్వం నుండి సానుకూల ప్రకటనలు, బెనిఫిట్స్ పొందడానికి కలిసి రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుల్లేల.సింహాద్రి,జిల్లా ఉపాధ్యక్షులు కృపారావు, చిట్టిబాబు,జిల్లా కోశాధికారి సుబ్రహ్మణ్యం,పాడేరు సిటీ యూనిట్ అధ్యక్షుడు కుందూరు.సురేష్ కుమార్, జిల్లా సహకార్యదర్శి,కె. రామకృష్ణ,సిటీ యూనిట్ ఉపాధ్యక్షుడు వంతల.శ్రీను, రాష్ట్ర ఈసీ మెంబర్స్, జిల్లా ఉద్యోగులు,సంఘ సభ్యులు, పలువురు సీనియర్ కామ్రేడ్స్ పాల్గొన్నారు.

# సి.ఆర్.సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

**- షార్ట్ ఫిల్మ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ**



**పెద గంట్యాడ, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** వరల్డ్ కన్స్యూమర్ డే ని పురస్కరించుకుని వినియోగదారుల హక్కుల అనే అంశంపై రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న షార్ట్ ఫిల్మ్ ,రీల్స్ పోటీల పోస్టర్ ను విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కొనుగోళ్లలో నకిలీ వస్తువులు, తప్పుడు ప్రకటనలు, సేవాలోపాల వల్ల వినియోగదారులు నిత్యం మోసపోతున్నారని అన్నారు. ఎం ఆర్ పి కంటే ఎక్కువ ధర వసూలు చేయడం, డ్యామేజ్ వస్తువులకు రిటర్న్ లేకపోవడం, క్రెడిట్ కార్డు మోసాలు ప్రధాన సమస్యలుగా ఉన్నాయని చెప్పారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు సి ఆర్ సి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వికాస్ పాండే మాట్లాడుతూ వరల్డ్ కన్స్యూమర్ డే పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మార్చి 5వ తేదీలోపు తమ ఎంట్రీలను అనే మెయిల్ కి పంపించాలన్నారు. ఈ పోటీలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని చెప్పారు.ఈ పోటీలకు ఒక్క నిమిషం నిడివి గల రీల్స్ ను, పదినిమిషాల నిడివిలో గల షార్ట్ ఫిల్మ్స్ లను పంపించాలన్నారు. మరిన్ని వివరాలకు ఈ పోటీల కో- ఆర్డినేషన్ కమిటీ సభ్యులు అయిన జీవన్ 9246640449, శరత్ 81214 65689, నర్సింగ్ 8897738570 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.సి. నేషనల్ సెక్రెటరీ డి.చంద్రశేఖర్, నేషనల్ స్పోక్స్ పర్సన్ కే.అవినాష్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శరత్ చంద్ర, స్టేట్ సెక్రటరీ కే.సాగర్, యూత్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ కే.అనూప్, మీడియా ఇన్చార్జ్ సత్యాడ నరసింగ రావు పాల్గొన్నారు.

# చీటీల మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**- పెందుర్తి పోలీసుల అవగాహన కార్యక్రమం - కష్టార్జిత డబ్బు పెట్టుబడుల ముందు నిజస్వరూపం తెలుసుకోవాలని సూచన**



**పెందుర్తి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** చీటీల పేరుతో లేదా అనుమతి లేని డబ్బు చలామణి పథకాల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెందుర్తి పోలీసులు సూచించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ సీఐ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జెర్రిపోతులపాలెం (పెందుర్తి)లోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ కేంద్రంలో పనిచేస్తున్న హమాలీలకు ప్రత్యేకంగా ఈ అవగాహన కల్పించారు. రోజువారీ కష్టంతో సంపాదించే కార్మికులు చీటీల మోసాలకు బలికాకుండా జాగ్రత్తలు పాటించాలని పోలీసులు హెచ్చరించారు. అనుమతి లేని పథకాలపై జాగ్రత్త చట్టబద్ధ అనుమతులు లేని పథకాల పేరుతో డబ్బులు సేకరించే వ్యక్తులు ప్రజలను మభ్యపెట్టే అవకాశముందని పేర్కొన్నారు. ఆకర్షణీయమైన లాభాల హామీలకు లోనుకాకుండా, ఏ పథకంలోనైనా డబ్బు పెట్టే ముందు దాని నిజస్వరూపం, ప్రభుత్వ అనుమతులు, చట్టబద్ధతను తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలి ఏవైనా అనుమానాస్పద ఆర్థిక కార్యకలాపాలు గమనించినా, లేదా మోసాలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. ప్రజల ఆర్థిక భద్రతే తమ ప్రధాన లక్ష్యమని పోలీసులు స్పష్టం చేశారు. ఆర్థిక మోసాలను అరికట్టేందుకు అవగాహనే ప్రధాన ఆయుధమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# 21 న కొచ్చి లో 70వ ఫిలింఫేర్ అవార్డ్స్ సౌత్ విత్ కేరళ టూరిజం

**- సౌత్ సినిమాలకు ఫిలింఫేర్ అవార్డుల ప్రధానోత్సవం**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** 2024 సంవత్సరంలో విడుదలైన చిత్రాల కోసం మలయాళం, కన్నడ, తమిళం మరియు తెలుగు సినిమాల్లో అత్యుత్తమ ప్రతిభను మరియు సినిమా నైపుణ్యాన్ని గౌరవిస్తూ, కేరళ టూరిజంతో 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ కోసం నామినేషన్లను ప్రకటించింది.ఈ సందర్భంగా కేరళ ప్రభుత్వ టూరిజం విభాగ పబ్లిక్ వర్క్స్ ప్రతినిధి పి.ఎ. మొహమ్మద్ రియాస్, టైమ్స్ టెలివిజన్ నెట్‌వర్క్ డిజిటల్, టైమ్స్ స్ట్రాటజిక్ సొల్యూషన్స్ లిమిటెడ్ డైరెక్టర్ రోహిత్ గోపకుమార్, మాట్లాడుతూ ఈ సౌత్ ఫిలింఫేర్ అవార్డుల ప్రధానోత్సవం కొచ్చి ఫిబ్రవరి 21 న అడ్లక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతాయని తెలిపారు. మలయాళం, తమిళ్, కన్నడ, తెలుగు సినిమాల నామినేషన్లు ప్రకటించబడ్డాయన్నారు. దక్షిణ భారత సినిమా అంతటా శ్రేష్ఠతను గుర్తించే ల్యాండ్‌మార్క్ 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ వేడుకను నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్రం చాలా కాలంగా చిత్రనిర్మాతలకు ఇష్టమైన కాన్వాస్‌గా ఉంది, ఉత్కంఠభరితమైన ప్రకృతి దృశ్యాలు, గొప్ప సాంస్కృతిక వారసత్వం మరియు కథా కథనాలకు లోతైన అనుబంధాన్ని అందిస్తోందన్నారు. ఫిల్మ్ టూరిజం మరియు క్రియేటివ్ ఎక్స్ఛేంజ్ కోసం ఒక శక్తివంతమైన కేంద్రం అని. "మొట్టమొదటిసారిగా మా మార్క్యూ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్‌లో కేరళ రాష్ట్రంలో నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. కేరళ సౌత్ ఇండియా యొక్క సహజత్వం మరియు కంటెంట్‌ను రూపొందించడానికి ఒక భారీ సహకారం అందించిందని, మలయాళ చలనచిత్ర పరిశ్రమలో ఈ సంఘటన జరగడం పట్ల ఉల్లాసంగా .

## ఎంఎస్ఆర్ఐటిలో ఘనంగా మార్కెట్ లింకేజ్ ప్రోగ్రామ్



ఆనందపురం ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్: ఆనందపురం మండలం శొంఠ్యాం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన "టెక్నాలజీ సిరీస్ – మార్కెట్ లింకేజ్ ప్రోగ్రామ్" ఘన ముగిసింది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు డిజిటల్ మార్పు దిశగా ముందుకు సాగేందుకు అవసరమైన సాంకేతిక అవగాహన మరియు పరిశ్రమ అనుసంధానం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ ప్లాట్ఫార్ములు, సైబర్ భద్రత, ఈ–మార్కెట్ప్లేస్లు వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై సమగ్ర చర్చలు జరిగాయి. వేగంగా మారుతున్న వ్యాపార వాతావరణంలో ఎమ్ ఎస్ ఎమ్ ఇ ఎస్ డిజిటల్ సిద్ధత అత్యంత అవసరమని వక్తలు పేర్కొన్నారు. ప్రధాన అతిథి సుధర్శన్ స్వామి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డిజిటలైజేషన్ కార్యక్రమాలపై వివరించారు. సౌర శక్తి వంటి పునరుత్పాదక శక్తి వనరుల ప్రాముఖ్యత, భవిష్యత్ విద్యుత్ అవసరాలు, సామాజిక బాధ్యత అంశాలను ప్రస్తావించారు. కర్నూలులో గ్రీన్ కారిడార్ ప్రాజెక్ట్, డేటా సెంటర్ హబ్ స్థాపన వంటి కీలక ప్రాజెక్టులను ఉటంకిస్తూ "వికసిత భారత్" సాధనకు నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అవసరమని తెలిపారు. వైజాగ్ ఆటోనగర్ అధ్యక్షులు శ్రీ పాండురంగ ప్రసాద్ ఎమ్ ఎస్ ఎమ్ ఇ ఎస్ తయారీ రంగ అభివృద్ధికి, యువత ఉపాధి అవకాశాల సృష్టికి కీలక పాత్ర పోషిస్తున్నాయని గణాంకాలతో వివరించారు. కార్యక్రమం అనంతరం నిర్వహించిన నెట్వర్కింగ్ సెషన్లో పరిశ్రమ ప్రతినిధులు, నిపుణులు, విద్యార్థులు పరస్పర అవగాహన పెంపొందించుకునే అవకాశం పొందారు. పరిశ్రమలతో అనుసంధానం, ఆవిష్కరణలు, సమాజ ప్రయోజనాల కోసం ఎన్ఎస్ఆర్ఐటీ తన కట్టుబాటును పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ అతిథులు, పరిశ్రమ నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిషన్ పునర్వ వనం గురించి ప్రజలకు తెలియజేయాలి

**: జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 12, మేజర్న్యూస్:** రోడ్డు విస్తరణలో తొలగిస్తున్న వందల సంవత్సరాల వయస్సు కలిగిన చెట్లకు పునర్ జీవం కలిగించే మిషన్ పునర్వ వనం కార్యక్రమాలను భావితరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో భాగంగా హరిపాలెం గ్రామంలో 100 సంవత్సరాల పైబడి ఉన్న రావి చెట్టును ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ సహకారంతో తొలగించి జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఒక ప్రదేశాన్ని కేటాయించి పునర్వ వనం కల్పించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ రోడ్డు విస్తరణలో తొలగించాలనే ఆలోచన వచ్చినప్పుడు చెట్లకు జీవం పోయాలనే ఆలోచనతో రూపొందించిన మిషన్ పునర్వ వనం మంచి ఆలోచన అని, ఈ కార్యక్రమం గూర్చి ప్రజలలో అవగాహన కలిగించి గ్రీనరీ పెంచాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన ఉత్సాహాన్ని ఇస్తాయి

**– శతాబ్ది క్రికెట్ విజేత డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల విజేతలకు లక్ష రూపాయలు ప్రైజ్ మణి అందజేసిన వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్**



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12, మేజర్న్యూస్:** విద్యార్థులు కీడల్లో పాల్గొనడం వలన ఉత్సాహాన్ని ఇస్తాయని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జీపి రాజశేఖర్ అన్నారు. గురువారం ఏయూ క్రీడామైదానంలో ఆట్టహాసంగా సెంటనరీ క్రికెట్ ఫైనల్ పోటీలు జరిగాయి. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ క్రికెట్ పోటీల్లో వేజేతలకు ప్రైజ్ మానిని స్పాన్సర్ అందించి న వారిని అభినందనలు తెలిపారు. ఈ ఫైనల్ పోటీలు డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలకు జిడిసీ గుమ్మ లక్ష్మీ పురం కు జరిగాయి. టాస్ బుల్లయ్య కళాశాల టాస్ గెల్చి ఫీల్డింగ్ ను ఎన్నుకుంది. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల (జిడిసి) బ్యాటింగ్ దిగి 10 ఓవర్లు ఆడి 5 వికెట్లు నష్టానికి 56 పరుగులు చేసారు. అనంతరం బ్యాటింగ్ దిగిన డాక్టర్ బుల్లయ్య కళాశాల జట్టు 10 ఓవర్లు ఆడి 8వికెట్లు కోల్పోయి 57 పరుగులు చేసారు. ఈ మ్యాచ్ డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల ఏయూ శాతాబ్ది క్రికెట్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకుంది. ఉదయం డాక్టర్ ఎల్ బి కళాశాలకు ఎంవీఆర్ కాలేజీ కి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో డాక్టర్ ఎల్ బి కళాశాల విజేతగా నిల్చింది. మరో మ్యాచ్ గుమ్మ లక్ష్మీ పురంకు ఎంవీఆర్ కాలేజీ కి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో గుమ్మలక్ష్మీపురం జీడీసీ విజేతగా నిల్చి ఫైనల్స్ చేరింది. ఫైనల్స్ లో డాక్టర్ బుల్లయ్య కళాశాల నిల్చింది. మూడవ స్థానం జాయింట్ విన్నర్స్ గా ఎఎంఎల్ కళాశాల, ఎంవిఆర్ కళాశాల నిల్చాయి. వీరికి వైస్ ఛాన్సలర్ 30 వేల రూపాయలు చొప్పున ప్రైజ్ మణీని అందించారు. అలాగే విన్నర్స్ బుల్లయ్య కళాశాలకు లక్షరూపాయలు, రన్నర్స్ గుమ్మలక్ష్మీ పురం జిడీసీ కి 50 వేల రూపాయలు ప్రైజ్ మణీని అందించారు. ఈ ప్రైజ్ మణీ స్పాన్సర్స్ యుఎస్ఎ నరవనేని సత్యంబాబు 3లక్షల రూపాయలు తాతినేని గోపీ 2 లక్షల రూపాయలు అందించగా సెంటనరీ క్రికెట్ పోటీలుకు వినియోగించినట్లు ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల సెక్రటరీ డాక్టర్ జి. మధుకుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎస్.కె. చక్రవర్తి. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మరెడ్డి, ఎఎంఎల్ కళాశా కళాశాల పీడీ డాక్టర్ నాయుడు, ఎంవిఆర్ కళాశాల పీడీ రవికుమార్, పీడీ శ్రీకాంత్, పరిశోధకులు, ఎంపీఈడీ విద్యార్థులు ఆఫీసియల్స్ జి. అప్పారావు, లోకేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఇ మరియు జెఎన్టియు తో బెహరా ఒప్పందం



**గోపాలపట్నం ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్:** ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఇ ఎస్ డి పి) భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎం ఎస్ ఎం ఇ) ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థతో జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ గురజాడ విజయనగరం వారితో బెహరా ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం కుదుర్చుకోవడం శుభపరిణామమని బెహరా విద్యాసంస్థల సెక్రటరీ డా. బెహరా చైతన్య ఆనందం వ్యక్తం చేసారు. బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 20 రోజుల నైపుణ్య మరియు పారిశ్రామిక అభివృద్ధి శిక్షణా కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభం కానుందని, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం మరియు పారిశ్రామిక నైపుణ్యాలను అందించి వారిని సాధికారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కళాశాల ముందుకు వెళుతుందని ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డా. శ్రీధర్ పట్నాయక్ అన్నారు. జేఎన్టీయూ గురజాడ విజయనగరం ద్వారా ఈ శిక్షణా కార్యక్రమం అమలు చేయబడుతోందని తెలిపారు. శిక్షణలో పాల్గొనేవారికి ప్రాక్టికల్ శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం మరియు పారిశ్రామిక దృక్పథంతో కూడిన అభ్యాసం అందించబడుతుందని, ఇది వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే కాకుండా స్వయం ఉపాధి సామర్థ్యాలను కూడా పెంపొందిస్తుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం 17 ఫిబ్రవరి 2026 నుండి బెహరా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో ప్రారంభమవుతుందని, విద్యార్థులు తమ పేర్లను కళాశాలలో ముందుగా నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ నైపుణ్యాలు మరియు పారిశ్రామిక ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి నారాయణ, ఫ్యాకల్టీ లు రక్షిత్ కుమార్ పాండే, మహేష్, కుప్పిలి గణేష్ లు పాల్గొన్నారు.

# మహా శివుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

**– ప్రతి ఇంట్లో ఆధ్యాత్మికత వెల్లివిరియాలి – ప్రతి ఒక్కరికి మంచి జరగాలి – 35వ వార్డులో శివరాత్రి జాతర ఖర్చుకు వాసుపల్లి ?5000/- విరాళం**



అజ్ఞానాన్ని, చీకటిని పోగొట్టి, ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించే రాత్రి మహాశివరాత్రి అని విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. భక్తులు నిద్రపోకుండా, రోజంతా ఉపవాసం ఉండి, రాత్రంతా శివ నామస్మరణతో గడుపుతారని పేర్కొన్నారు, ఇది మానసిక పరిశు ద్ధతను ఇస్తుందనే నమ్మకం అందరిలో ఉందన్నారు. శివుడు జ్యోతిర్లింగ రూపంలో ఆవిర్భవించిన సమయంగా దీనిని పరిగణిస్తారని చెప్పారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు శివుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే రోజన్నారు. ఆ రోజున లింగానికి బిల్వ పత్రాలతో పూజ చేయడం, శివాలయాలను దర్శించడం, శివ పురాణం వినడం చాలా విశేషమన్నారు. దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పండా వీధికి చెందిన అంబేద్కర్ సేవా సంఘానికి వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000/- ల విరాళం అందజేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో గురువారం ఉదయం 35వ వార్డు అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి సమక్షంలో సేవా సంఘం సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహాశివరాత్రి పండుగ మహోత్సవం పురస్కరించుకొని అగ్నిగుండం కార్యక్రమానికి వాసుపల్లి గణేష్ కుమార్ ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి సొంత నిధులతో ఐదు వేల రూపాయలు నగదును జాతర ఖర్చులకు గాను అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తూ మహా శివుని పండుగను వైభవంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న సంఘం సభ్యులకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. సనాతన ధర్మాన్ని చాటి చెప్పే జాతరలు తరతరాలుగా కొనసాగిస్తూ వస్తున్న ఆచార సాంప్రదాయాలకు దక్షిణ నియోజకవర్గం పుట్టినిల్లు అన్నారు. అన్ని మతాలు కలిసి ఉండే పాత పట్టణం ప్రాచీన ప్రసిద్ధిగాంచిన నగరమని గుర్తు చేశారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలకు, వైసిపి కుటుంబ సభ్యులకు, సీనియర్ నేతలకు ఈ సందర్భంగా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ లకు టీఆర్టీయు వినతి పత్రం..



**నరసన్నపేట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం పి ఆర్ టి యు నూతన కార్యవర్గ సభ్యులు మండల విద్యాశాఖ అధికారులు యు. శాంతారావు , పి.దాలినాయుడును గురువారం సాయంత్రం మండల విద్యాశాఖ కార్యాలయం నందు కలిసి ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రం అందించారు. పాఠశాలల్లో వివిధ రకాల యాప్స్ నిర్వహణతో ప్రధానోపాధ్యాయులకు పని ఒత్తిడి కలిగి విద్యాబోధనకు ఆటంకం కలుగుతుందని, యాప్స్‌సరిగా పనిచేయక బోధన సమయం వృధా అవుతుందని, వాటి నిర్వహణ కు ప్రత్యేక సిబ్బంది నియామకం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి మల్లేశ్వరరావు, మండల నూతన కార్యవర్గం అధ్యక్షులు పంగ అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి : శంకర్రావు,గౌరవాధ్యక్షులు: రామారావు, సన్యాసినాయుడు జిల్లా కార్యదర్శులు, లక్ష్మణరావు, వాసుదేవవరావు, మల్లేశ్వరరావు, ఇతర సోదర ఉపాధ్యాయ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**సరుబుజ్జిలి, ఫిబ్రవరి 11, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండల కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల మధ్యాహ్నం 3 గంటల వరకు అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ లో ఆర్డిఎస్ఎస్ పనుల్లో భాగంగా కొత్త బ్రేకర్ అమర్చుట, రోడ్డు వెడల్పు లో భాగంగా విద్యుత్ స్తంభాలు మార్చుట, విద్యుత్ లైన్ కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగిశీచుట, ఇతర మరమత్తులు పనులు చేయుటకు మండల పరిధిలో గల అన్ని 11కే. వీ లైన్స్, గ్రామాలు అంతరాయం కలుగుతుందన్నారు. మండలంలో ఉన్న సరుబుజ్జిలి, సలంత్రి, కొత్తకోట, రొట్టవలస, రావివలస, వేంకటాపురం, పాలవలస, పురుషోత్తపురం, అలమజీపేట, కూన జమ్మన్న పేట, కాగితపల్లి, ఎరగం, తెలికిపెంట, సుబ్బపేట, పెద్దసవాలాపురం, కొండ్రగూడ వెన్నెలవలస, చిగురువలస సూర్యనారాయణపురం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూచించారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ...



**నరసన్నపేట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు సుందరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను, చిక్కాలవలస, మామిడివలస ప్రాథమిక పాఠశాలలను గురువారం తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల ఎఫ్ ఎల్ ఎన్ నోట్స్ లను పరిశీలించారు. బోధన సామర్ధ్యాలను పరిశీలించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులు ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు అందరూ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనానికి విద్యార్థులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మందుబాబులకు పోలీసులు చుక్కలు

- బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై ఉక్కుపాదం
- వివిధ స్టేషన్‌ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు..కేసుల నమోదు





**పెదగంట్యాడ, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై విశాఖ నగర పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పార్కులు,రోడ్డు పక్కలు, ఖాళీ స్థలాలు, నివాస ప్రాంతాల సమీపాల్లో మద్యం సేవిస్తున్న వ్యక్తులను గుర్తించి పట్టుకున్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా ప్రవర్తించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల గొడవలు, రహదారి ప్రమాదాలు, మహిళలు మరియు వృద్ధులకు అసౌకర్యం కలిగే పరిస్థితులు తలెత్తుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవనాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నగరంలో శాంతి భద్రతలు కాపాడటమే తమ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ఘటనలను వెంటనే తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# నేరాలపై ఉక్కుపాదం..

- కార్డన్–సెర్చ్‌తో పోలీసులు సోదాలు – ప్రతి ఇంటి తనిఖీ
- ధృవపత్రాలు లేని 7 వాహనాల స్వాధీనం – సిపి శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో కట్టుదిట్టమైన చర్యలు
- అసాంఘిక శక్తులపై పద్మనాభం సీఐ దూకుడు







**విశాఖ క్రైం, ఫిబ్రవరి 11, మేజర్‌న్యూస్:** నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు విశాఖ నగర పోలీసులు భారీ స్థాయిలో కార్డన్--సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి స్పష్టమైన ఆదేశాల మేరకు ఎయిర్‌పోర్ట్ మరియు పద్మనాభం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నేరాల నియంత్రణ, అనుమానాస్పద కదలికల పర్యవేక్షణ లక్ష్యంగా పోలీసులు ప్రాంతాలను పూర్తిగా చుట్టుముట్టి గాలించారు. ప్రతి ఇంటి నిశిత తనిఖీ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు వీధివీధి, ఇంటింటి తనిఖీలు నిర్వహించాయి. నివాసితుల వివరాలు, అద్దెదారుల ధృవపత్రాలు, గుర్తింపు పత్రాలు, వాహనాల నమోదు ఆధారాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించి, శాంతియుత వాతావరణంలో ఆపరేషన్ కొనసాగించారు. 7 వాహనాలు స్వాధీనం తనిఖీల సమయంలో సరైన ధృవపత్రాలు లేని ఏడు వాహనాలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**- అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా**

పద్మనాభం సీఐ ఆధ్వర్యంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నమోదు చేసి విచారణ చేపట్టారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతూ, నేరాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వబోమని పోలీసులు హెచ్చరించారు. ప్రజల భద్రతకే ప్రాధాన్యం నగర ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఇలాంటి కార్డన్--సెర్చ్ ఆపరేషన్లు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని కమిషనరేట్ వర్గాలు పేర్కొన్నాయి. అనుమానాస్పద కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.శాంతి భద్రతల పరిరక్షణలో విశాఖ నగర పోలీసులు మరోసారి తమ దృఢ నిశ్చయాన్ని చాటుతూ,నేరాలకు చెక్ పెట్టే దిశగా గట్టి అడుగులు వేశారు.

## ఐసీఏఐ అధ్యక్షుడిగా డి. ప్రసన్న కుమార్



విశాఖపట్నం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. ప్రసన్న కుమార్ ఐసీఏఐ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా) అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారు. విశాఖపట్నం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరి కె సూర్యనారాయణ అభినందనలు తెలిపారు. విశాఖపట్నం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఐసీఏఐ ఉపాధ్యక్షుడిగా పనిచేసి, ఇప్పుడు అధ్యక్ష పదవికి ఎన్నికవడం మీ సేవా దీక్షకు నిదర్శనం. తమిళనాడులోని తిరువళ్ళూరు జిల్లా నేడం బరం గ్రామంలో జన్మించి, విశాఖలో స్థిరపడి, విద్యార్థి దశ నుండే దక్షిణ భారత సీఏ విద్యార్థి సంఘంలో ఉపాధ్యక్షుడిగా పనిచేసిన మీ ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకం. ఈ చారిత్రాత్మక విజయానికి ఏం ఎల్ ఎ పీజీవీఆర్ నాయుడు (గణ బాబు) ఎమ్మెల్యే, పశ్చిమ నియోజకవర్గం, విశాఖపట్నం, ప్రభుత్వ విప్ ప్రధాన పోషకుడు, టీఎస్ఆర్ ప్రసాద్, రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చైర్మన్, విశాఖపట్నం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఇతర అధికారులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులను ఆలోచింప చేసే వారే ఉత్తమ అధ్యాపకులు

**– గీతంలో విద్యాశాఖ సంయుక్త సంచాలకులు విజయ భాస్కర్**



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** విద్యార్థులను ఆలోచింప చేయడంలో అధ్యాపకుల పాత్ర కీలకం అని మార్కుల కంటే ఆలోచన శక్తిని పెంచడానికి అధ్యాపకులు ప్రధానంగా దృష్టి సారించాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.విజయ భాస్కర్ సూచించారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజి కమ్యూనికేషన్ (ఎన్‌సిఎస్‌టిసి) విశాఖలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా నగరంలోని పాఠశాల అధ్యాపకులకు "లెట్ అజ్ దు సైన్స్" పేరిట" నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయాలంటే అధ్యాపకులు సహితం నిరంతర విద్యార్థిగా మారాలని సూచించారు. గూగుల్, ఛాట్‌జీపిటి వంటివి అందుబాటులోకి వస్తున్న ప్రస్తుత కాలంలో అధ్యాపకులు విద్యార్థులలో నూతన ఆలోచనలను ప్రేరేపించే దిశగా బోధన పద్ధతులను అవలంబించాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, గీతం ఇంజనీరింగ్ కోర్సుల డైరక్టర్ డాక్టర్ భరణీ చంద్ర కుమార్, గీతం భౌతిక శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ చందూ కవిత, సమగ్ర శిక్షా అభియాన్ కార్యక్రమ అధికారి డాక్టర్ జె. చంద్రశేఖరరావు తదితరులు పాల్గొని అధ్యాపకులకు దిశానిర్దేశం చేశారు. "లెట్ అజ్ దు సైన్స్" కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ బి.స్పందన మాట్లాడుతూ విద్యార్థులలో నూతన ఆలోచనలను రేకెత్తించే విధంగా సైన్స్ ప్రయోగాలను ప్రభుత్వ పాఠశాలలలో ఆసక్తి కరంగా చేసి చూపించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం "లెట్ అజ్ దు సైన్స్" పేరిట ప్రాజెక్టును అమలు చేస్తోందని తెలిపారు. గత ఏడాది జిల్లా విద్యాశాఖతో కలసి ఆనందపురం, నరవ, చంద్రంపాలెం, చింతల అగ్రహారం, పెందుర్తి, తగరపువలస, భీమిలి, మద్దిలపాలెం, కొమ్మాది, ఎనఎడి, కె.కోటపాడు, విజయనగరం తదితర ప్రాంతాలలో గల జిల్లా పరిషత్ మరియు ఇతర పాఠశాలలలో సైన్స్ కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర విశేషాలను వివరించడానికి, వారిలో ఆసక్తి పెంచడానికి పాఠ్యపుస్తకాలలోని అంశాలకు తగినట్లుగా చిన్న, చిన్న సైన్స్ ప్రయోగాలను ఎంపిక చేసిన పాఠశాలలకు వెళ్ళి ప్రదర్శిస్తామని తెలిపారు. కాగా నగరంలోని వివిధ పాఠశాలలలో సైన్సు అధ్యాపకులకు రెండు రోజుల పాటు తరగతి గదిలో భౌతిక శాస్త్రాన్ని ఆసక్తిగా చిన్న, చిన్న ప్రయోగాలతో ఏవిధంగా బోధించాలో గీతం లో జరిగే వర్క్‌షాప్ ద్వారా అవగాహన కల్పించనున్నారు.

# విద్యార్థుల్లో సైబర్ భద్రతపై చైతన్యం..

**– పోలీసు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు – సోషల్ మీడియా మోసాలు,ఓటీపీ స్కామ్‌లు, ఆన్‌లైన్ గేమింగ్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని : సీపీ శంఖబ్రత బాగ్చి**






**విశాఖ క్రైం, ఫిబ్రవరి 11, మేజర్‌న్యూస్:** డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థుల్లో అప్రమత్తత పెంపొందించేందుకు విశాఖపట్నం నగర పోలీసులు సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సును నిర్వహించారు. నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో, విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. సైబర్ ఫోరం జాయింట్ సెక్రటరీ కిషోర్ దాసరి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ సదస్సులో, విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధులు సీమ సిక్రి, నవీన్ కుమార్ జగ్గుమంత్రి కీలక పాత్ర పోషించారు. మోసాలపై సమగ్ర అవగాహన ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల సైబర్ మోసాలపై స్పష్టమైన వివరణ ఇచ్చారు. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, ఓటీపీ స్కామ్‌లు, అనధికార లింకుల ద్వారా జరిగే మోసాలు, ఆన్‌లైన్ గేమింగ్ వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. గుర్తు తెలియని లింకులను డౌన్‌లోడ్ చేయడం ఎంత ప్రమాదకరమో ఉదాహరణలతో వివరించారు. పిల్లలు ఏ వయస్సు నుంచి సామాజిక మాధ్యమాలను ఉపయోగించాలి? వాటిని ఎలా సురక్షితంగా వినియోగించాలి? వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడం కంచరపాలెం, ఆర్.పి. పేటలోని జి.వి.ఎం.సి పాఠశాలకు చెందిన 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు అడిగిన ఆలోచనాత్మక ప్రశ్నలకు నిపుణులు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాధ్యతాయుత డిజిటల్ వినియోగమే లక్ష్యం సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే అప్రమత్తతే ప్రధాన ఆయుధమని అధికారులు తెలిపారు. చిన్న వయస్సులోనే డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో సైబర్ నేరాలను తగ్గించవచ్చని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల్లో డిజిటల్ బాధ్యత, సురక్షిత ఆన్‌లైన్ ప్రవర్తన పెంపొందించడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు వెల్లడించారు.

## ఘనంగా తల్లిదండ్రుల పూజ దినోత్సవం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 11, మేజర్‌న్యూస్:** స్థానిక విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో తల్లిదండ్రుల పూజాదినోత్సవం శ్రీ యోగ వేదాంత సమితి విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. "సెయింట్ సూరి ఆశారాంజీ బాపు సహకారంతో ప్రోద్బలంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ యోగ వేదాంత సమితి సభ్యులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ తల్లిదండ్రులను వారి త్యాగాలను, వారి కష్టాలను మరవ కూడదని, విద్యార్థిని విద్యార్థులకుసూచించారు. డబ్బుపోతే మళ్ళీ సంపాదించవచ్చు, తల్లి దండ్రులను మాత్రం మళ్ళీ సంపాదించలేమని, వారి పాదాల గొప్పదనాన్ని జీవితాంతం మరవకూడదని అభిప్రాయం వ్యక్తం చేశారు తల్లిదండ్రులను, శాస్త్రాలను గురుజనులను గౌరవించేవారు చిర ఆదరణాములౌతారని సూచించారు. అదేవిధంగా ప్రేమికుల దినోత్సవం బదులుగా తల్లిదండ్రుల పూజ దినోత్సవం నిర్వహించనందుకు కళాశాల యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్ ని అధ్యాపక బృందాన్ని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇలాంటి కార్య క్రమాలు నిర్వహించడంపట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.వి.ప్రదీప్వర్మ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి.ప్రసాద్, ఏ ఓ సుబ్బరాజు, ఓ ఎస్ డి గాయత్రి రామ్, ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ వివిధ విభాగాల అధిపతులు, పాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు

## ఐఎఫ్ఆర్ పనులపై చైర్మన్ సమీక్ష



**విశాఖపట్నం, ఫిబ్రవరి 11, మేజర్‌న్యూస్:** వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో ప్రణాళిక , సాంకేతిక , గణాంక, ఎస్టేట్ విభాగాధిపతులతో గురువారం చైర్మన్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈనెల 18, 19 వ తేదీలలో జరుగుతున్న ఐఎఫ్ఆర్ సందర్భంగా చేపడుతున్న పనుల పురోగతి, ఎన్ఏడి ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగమైన రైలు ఓవర్ బ్రిడ్జి , కైలాసగిరిపై అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న త్రిశూల్, డమరుకం నిర్మాణం ప్రాజెక్టుల ప్రగతిని అదేవిధంగా బృహత్తర ప్రణాళిక సవరణ తదితర అంశాలపై విస్తృత స్థాయిలో సమీక్షించిన చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ లు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మ్యూజియంలలో పనులు ఇప్పటికే దాదాపు 90 నుంచి 95 శాతం పనులు పూర్తయ్యాయని, ఐ ఎఫ్ ఆర్ తేదీలు దగ్గర పడుతున్నందున సంబంధిత పనులను వేగవంతం చేసి ముగించాలని అధికారులను ఆదేశించారు. మెట్రోపాలిటన్ కమిషనర్తేజ్ భరత్ మాట్లాడుతూ ఐఎఫ్ఆర్ సందర్భంగా వీఎంఆర్డీఏ నిర్వహిస్తున్న పర్యాటక ప్రదేశాల్లో అంతర్జాతీయ పర్యాటకుల సందర్శించే సందర్భంగా వారికి వీఎంఆర్డీఏ తరపున ఆత్మీయ ఆతిథ్యం అందేవిధంగా, తగినంత విధంగా త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. చైర్మన్, కమిషనర్ లు ఇటీవల మరణించిన ఇరువురు తోటమాలీల కుటుంబసభ్యులకు చెరో రూ 3.00 లక్షల చొప్పున నగదును చెక్కు రూపంలో అందించారు. ఈ సమీక్షా సమావేశంలో సంయుక్త కమిషనర్ రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, ఎస్టేట్ అధికారి దయానిధి, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, ప్లానింగ్ అధికారులు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, పరిపాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.